RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు | చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 124 పేజీలు: 08 శనివారం18అక్టోబర్2025



# గుజరాత్‌లో 26 మందితో కొత్త మంత్రివర్గం..

## క్రికెటర్ రవీంద్ర జడేజా భార్యకు మంత్రి పదవి..

ప్రజా గొంతుక డెస్క్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ సమక్షంలో 21 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.నూతన మంత్రివర్గంలో క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య, గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా కూడా ఉన్నారు. ఈ పునర్వ్యవస్థీకరణలో గుజరాత్ హౌంమంత్రి నేత హర్ష్ రమేష్‌భారు సంఘవీ డిప్యూటీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థిని లక్షకు పైగా ఓట్లతో ఓడించి ఘన విజయం సాధించారు. ముఖ్యమంత్రిగా భూపేంద్ర పటేల్ కొనసాగుతున్నారు.

# ప్రతి మండలంలో

# లైసెన్సుడ్ సర్వేయర్



ప్రజా గొంతుక డెస్క్ తాజాగా క్షేత్ర స్థాయిలో ప్రజలకు సులభంగా భూ సేవలు అందేలా ప్రతి మండలానికి కనీసం 4 నుంచి 6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ నెల 19వ తేదీన శిల్ప కళావేదికలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ పొందిన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్స్‌లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ సమయంలో భూమి సర్వే మ్యాప్ ను జత పరచడం తప్పనిసరి చేసిన నేపథ్యంలో సర్వే విభాగం పాత్ర మరింత క్రియాశీలం కానుందన్నారు. భూ భారతి చట్టంలో పేర్కొన్న విధంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రస్తుతం ఉన్న 350 మంది సర్వేయర్లు సరిపోరని, మరి కొంత మంది సర్వేయర్లు అవసరమవుతారన్నారు.



# తిరుపతి లడ్డూ ధర పెరగబోతోందా ?

ప్రజా గొంతుక డెస్క్ తిరుపతి లడ్డూ ప్రసాదం ధర పెరుగుతోందంటూ జరుగుతున్న ప్రచారంపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ఓ పోస్టు పెట్టి క్లారిటీ ఇచ్చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానాలు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క ప్రతిష్టను దెబ్బతీయడానికి కొన్ని నిష్కపటమైన, బాధ్యతారహితమైన మీడియా ఛానెల్‌లు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారుమీడియా నివేదికలు పూర్తిగా నిరాధారమైనవి మరియు తప్పుడువి అని ఆయన పేర్కొన్నారు. ఈ తప్పుడు మీడియా నివేదికలను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అలాగే లడ్డూ ప్రసాదం ధరలను పెంచే ప్రణాళిక టిటిడికి లేదని పునరుద్ఘాటిస్తున్నానని వెల్లడించారు. దీంతో లడ్డూ ప్రసాదం ధర పెంపుపై జరుగుతున్న ప్రచారానికి చెక్ పెట్టినట్లయింది

# బంద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

ప్రజా గొంతుక డెస్క్ బంద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. బంద్ పేరుతో అవాంఛనీయ ఘటనలకు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.






# నువ్వా? నేనా? ..

ప్రజా గొంతుక డెస్క్ దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ కు ఉపఎన్నిక రావడంతో ఈ అక్కా, తమ్ముడు ప్రత్యర్థులుగా మారి తమ పార్టీ తరపున ప్రచారం మొదలుపెట్టారు. బీఆర్ఎస్ తరఫున ఎన్నికల బరిలో దిగిన మాగంటి సతీమణి సునీతకు పీవీఆర్ అండగా నిలబడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్యాదవ్ కార్పొరేటర్ విజయారెడ్డిని కలిసి తన గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఆమె వారం రోజులుగా జూబ్లీహిల్స్లో ఫోకస్ పెట్టారు. దీంతో ఈ పోటీ కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లు కాకుండా.. పీజేఆర్ వారసుల మధ్య కూడా పోటీ నెలకొందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఇది దండుపాళ్యం కేబినెట్

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్ర కేబినెట్ దండుపాళ్యం ముఠాలా మారిపోయిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు ఎద్దేవా చేశా రు. మంత్రుల పంచాయితీలు పరిష్కరించడానికే కేబినెట్ సమావేశాలు పెడుతున్నారని విమర్శించారు.కమీషన్ల కోసం ఒకరు, కాంట్రాక్టుల కోసం ఒ కరు, వాటాల కోసం ఒకరు, అక్రమ వసూళ్ల కోసం, కబ్జాల కోసం ఒకరు అని మంత్రులు వర్గాలుగా విడిపోయారని ఆరోపించారు. కేబినెట్ భేటీలో మంత్రులు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 18 అక్టోబర్ 2025

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేసిన

# కేటీఆర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆయన పార్టీ సోషల్ మీడియా బృందం ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తూ, వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి పెర్ముల పవన్ డిమాండ్ చేశారు.ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి పెర్ముల పవన్ మీడియాతో మాట్లాడుతూ, “ఖబర్దార్ కేటీఆర్..! ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన నిలబడి, తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఈ పరిస్థితిని తట్టుకోలేక బీఆర్ఎస్ నాయకులు, ముఖ్యంగా కేటీఆర్, సోషల్ మీడియా ద్వారా నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు” అని మండిపడ్డారు.అయన పేర్కొంటూ, “బీఆర్ఎస్ సోషల్ మీడియా పేజీల్లో మంత్రులపై, ముఖ్యమంత్రిపై అనుచిత వాక్యాలు, అవమానకర పోస్టులు, అభ్యంతరకర చిత్రాలు ప్రచారం చేస్తున్నారు. కొన్నింటిలో ప్రాణాంతక ఆయుధాలతో మార్ఫింగ్ చేసిన చిత్రాలు కూడా ఉండటం ప్రజా శాంతికి ముప్పుగా మారింది. ఇలాంటి చర్యలను తక్షణమే అరికట్టాలి” అని డిమాండ్ చేశారు.“ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విమర్శలు చేయడం సహజమే కానీ, వ్యక్తిగత స్థాయిలో అవమానకర వ్యాఖ్యలు చేయడం పూర్తిగా తగదు. ముఖ్యమంత్రిపై చేస్తున్న ఈ తప్పుడు ప్రచారం రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీస్తోంది. సోషల్ మీడియా వేదికల్లో అసత్య సమాచారం వ్యాప్తి చెందకుండా పోలీసు శాఖ చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఆయన అన్నారు.“రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది. అందుకే ప్రజల మద్దతు పెరుగుతోంది. ఈ ప్రజాదరణను తట్టుకోలేక బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం” అని విమర్శించారు. పోలీసు అధికారులను కోరుతూ, “ముఖ్యమంత్రి ప్రతిష్ఠను దెబ్బతీసేలా, ప్రజా సామరస్యాన్ని భంగం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్న వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు ప్రారంభించాలి. బీఆర్ఎస్ సోషల్ మీడియా నిర్వాహకులు, కేటీఆర్ సహా సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం” అని స్పష్టం చేశారు.



## కూలిపోయిన పేరూరు బ్రిడ్జి పై

# ప్రమాదకర ప్రయాణం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:17 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం పేరూరు గ్రామ పరిధిలోని ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అండర్పాస్ నీటి ప్రవాహానికి పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ఇతర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో స్థానికులు ప్రమాదకరంగా ఉన్న ఈ శిథిల అండర్పాస్ పైనే ప్రయాణం చేస్తున్నారు. మరమ్మతులకు వీలులేని విధంగా దెబ్బతినడంతో కొత్త బ్రిడ్జి మంజూరు చేయాలని పేరూరు గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు...

## బిసి జేఏసీ బందుకు బిజెపి

# సంపూర్ణ మద్దతు



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 17)హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో రేపు బిసి జెసి ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ బందుకు బిజెపి బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రేపు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బందుకు అన్ని వర్గాల ప్రజలు, పాఠశాలలు, కాలేజీలు పెట్రోల్ బంకులు, ఇతర వాణిజ్య వ్యాపార సముదాయాల ప్రజలు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని రేపటి బందును విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

## బీసీ ప్రజలకు మేము సైతం అన్న

# సేవాలాల్ సేన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండల ప్రజా (గొంతుక న్యూస్ అక్టోబర్ శుక్రవారం) 17/ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా: 42 శాతం బీసీ రిజర్వేషన్ గూర్చి రేపటి రోజున తెలంగాణ రాష్ట్ర బంద్ కు వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వడంపై సేవాలాల్ సేన హర్షించింది. సేవాలాల్ సేన హర్షించింది.తెలంగాణ రాష్ట్ర 42వ శాతం రిజర్వేషన్ గూర్చి రేపటి బంద్ కు సేవాలాల్ సేన పూర్తిగా మద్దతు ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా సేవాలాల్ సేన అధ్యక్షులు డాక్టర్ భూక్య నరసింహ నాయక్ , ఉపాధ్యక్షులు ఇస్లావత్ రాజు నాయక్ తేజావత్ సోమ్లా నాయక్ పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడం జరిగినది.అశ్వాపురం మండల ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా: 42 శాతం బీసీ రిజర్వేషన్ గూర్చి రేపటి రోజున తెలంగాణ రాష్ట్ర బంద్ కు వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వడంపై సేవాలాల్ సేన హర్షించింది. సేవాలాల్ సేన హర్షించింది.తెలంగాణ రాష్ట్ర 42వ శాతం రిజర్వేషన్ గూర్చి రేపటి బంద్ కు సేవాలాల్ సేన పూర్తిగా మద్దతు ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా సేవాలాల్ సేన అధ్యక్షులు డాక్టర్ భూక్య నరసింహ నాయక్ , ఉపాధ్యక్షులు ఇస్లావత్ రాజు నాయక్ . తేజావత్ సోమ్లా నాయక్ పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడం జరిగినది.

# బుగ్గ జలపాతాన్ని పర్యాటక కేంద్రంగా గుర్తించాలి.





(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలంలోని అజ్జలపురం గ్రామంలో ఉన్న బుగ్గ జలపాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక కేంద్రంగా గుర్తించాలని ఫ్లో రే సే స్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్ తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ నల్గొండ జిల్లా అంటేనే ఫ్లోరైడ్ ప్రాంతం. అందులో మర్రిగూడ మండలం ఫ్లోరైడ్ భూతానికి కేంద్రనాడి వ్యవస్థ లాగా ఒకప్పుడు మారిందన్నారు .ఇంతటి వెనుకబడ్డ ప్రాంతం ఫ్లోరైడ్ ఏరియాలో అందమైన బుగ్గ జలపాతం ఉండడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. ఈ ప్రాంత ఫ్లోరైడ్ నీరు అంటేనే భయపడే స్థాయి నుండి బుగ్గ జలధారాలను చూడాలని నలుమూలల నుండి పర్యాటక తాకిడిఎక్కువైందని ఆయన చెప్పారు. దట్టమైన రాచకొండ గుట్టల నడుమ ఆహ్లాదకరమైన వాతావరణంలో సహజ సిద్ధముగా ఉన్న బుగ్గ జలపాతం ఆ కొండ ప్రాంతాలకే మణిహారంగా మారిందని సుభాష్ తెలిపారు. ఏండ్ల చరిత్ర కలిగిన అక్కడే కొలువై ఉన్న బుగ్గ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఎంతో మొక్కులు తీర్చే దైవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ని భక్తులు విశ్వసిస్తారని కంచుకట్ల సుభాష్ తెలిపారు. ప్రస్తుతం అంతరించిపోతున్న మొగలి చెట్టు ఆలయ ప్రాంగణంలో జీవం జల ద్వారా ప్రవహిస్తుందని వారు తెలిపారు. రాచకొండ అంటేనే దట్టమైన అడవులకు ప్రతీక. ఆ గుట్టల నడుమ పకృతి అందం ఆగిపోకూడదని దీనిని కచ్చితంగా ప్రమోట్ చేయాలని సుభాష్ తెలిపారు .ఒకప్పుడు ఫ్లోరైడ్ భూతానికి బలైన ఈ ప్రాంత వాసుల వీడియోలు చిత్రీకరించారని ప్రస్తుతం ఈ ప్రాంతంలో సినిమా షూటింగులు నిర్వహించే స్పాట్ లాగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బుగ్గ జల పాతాన్ని పర్యాటక కేంద్రంగా గురించి మరింత అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు




## చలో రాజభవన్ భవన్టందుకు బయలుదేరిన సిపిపార్టీనాయకులని అక్రమహారాష్ట్ర చేసిన పోలీసులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం ల ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ శుక్రవారం/17. చలో రాజభవన్ బయలుదేరినటువంటి 42% బీసీ రిజర్వేషన్ కై రాజభవనకు బయలుదేరుతున్నటువంటి సిపిఎం నాయకులను పోలీసుల తో అక్రమ.అరెస్టు చేయిపియడం దుర్మార్గమైన చర్య అని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తూనే ఒకపక్క అరెస్టులు చేపియటం సరేంది కాదని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కు కట్టుబడి ఉండకుండా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజీవ్ గాని బీసీ రిజర్వేషన్లకు పార్లమెంట్లో కొట్లాడకుండా రాష్ట్రములో రేపు జరగబోయే బందులో బిజెపి పాల్గొనడం ఎంతవరకు కరెక్ట్ అని తక్షణమే ప్రజలను మభ్యపెట్టడానికి బిజెపి రాష్ట్ర నాయకులు రేపు జరగబోయే ధర్నాలో పాల్గొనడం వలన సిపిఎం పార్టీ మండల కమిటీ రేపు జరగబోయే ధర్నాలో పాల్గొన్న నాయకులు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గద్దల శీను.మల్లెలమడుగు గ్రామ కార్యదర్శి దండి బద్ది సమ్మిరెడ్డి బొడ్డు రాములు మేడపూడి సాంబశివరావు తునికేసి శ్రీనివాస్ రెడ్డి అరెస్టు చేయడం జరిగింది పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ...

# ప్రజా గొంతుకకు స్పందించిన అధికారులు

## ఎడిటోరియల్ ఎఫెక్ట్‌తో కదిలిన వ్యవస్థ ప్రజల గొంతుకగా మరోసారి నిలిచిన ప్రజా గొంతుక



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

గుంతల రోడ్డుతో విద్యార్థులప్రాణాలకుముప్పు

శంషాబాద్%–%మామిడిపల్లి రహదారి దుస్థితి తీవ్రం ప్రజా పక్షం. రాజేంద్ర నగర్‌శంషాబాద్%–%మామిడిపల్లి ధర్మగిరి రోడ్డులో వర్షాల కారణంగా రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నది. ఇన్‌ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ సమీప ప్రాంతంలో రోడ్డు మొత్తం గుంతలతో నిండిపోవడం వల్ల ప్రతిరోజు స్కూల్‌కి పిల్లలను తీసుకెళ్తున్న తల్లిదండ్రులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటుతున్నారు.విద్యార్థులను తీసుకువెళ్తున్న ఆటోలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. అనేక సందర్భాల్లో చిన్నపిల్లలు వాహనాలపై నుంచి జారి పడటం వల్ల గాయపడ్డ ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ పరిస్థితి స్థానిక ప్రజల్లో ఆందోళనను పెంచింది.ప్రజలు చెబుతున్నట్లుగా, విద్యార్థులు, తల్లిదండ్రులు రోజూ ఈ రహదారిపై ప్రయాణించాల్సి రావడం వల్ల చిన్నపాటి ప్రమాదాలు కాకుండా, పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు.దీనివల్ల శంషాబాద్ మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

04 Oct 2025 - Page 4




రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో ధర్మగిరి బాల యేసు కాలనీ రోడ్డులో మరమ్మత్తు పనులు ప్రారంభంశంషాబాద్. ప్రజా గొంతుక:ప్రజల మాటే పత్రిక శబ్దం” అనే నినాదానికి మరోసారి నిదర్శనం చూపింది ప్రజా గొంతుక. ఇటీవల ఈ నెల 4న “మామిడిపల్లి ధర్మగిరి బాల యేసు కాలనీ రోడ్డులో గుంతలమయ దుస్థితి”పై ప్రచురించిన వార్త ప్రభావంతో అధికారులు వెంటనే కదిలి చర్యలు ప్రారంభించారు.నెలల తరబడి పాడైపోయిన రోడ్డు పరిస్థితిని గుర్తించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మా మహేందర్‌రెడ్డి, ప్రజల కష్టాన్ని అర్థం చేసుకుని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యేలా చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జర్నల్ సెక్రటరీ మహమ్మద్ అలీమ్ కీలక పాత్ర పోషించి, మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేస్తూ ప్రజలకు తక్షణ ఉపశమనం అందేలా కృషి చేశారు. ఆయన చొరవను కాలనీవాసులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్, కాలనీవాసులు, తల్లిదండ్రులు, స్థానికులు మాజీ చైర్‌పర్సన్ సుష్మా మహేందర్‌రెడ్డి, జర్నల్ సెక్రటరీ మహమ్మద్ అలీమ్ మరియు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు వేగంగా స్పందించి పనులు ప్రారంభించడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారుస్థానికులు మాట్లాడుతూ ఎన్నో నెలలుగా రోడ్డులో గుంతలు పెరగడంతో విద్యార్థుల రాకపోకలు కష్టతరమయ్యాయి. ప్రజా గొంతుక పత్రికలో సమస్య ప్రస్తావించగానే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పనులు ప్రారంభించడం మీడియా శక్తికి స్పష్టమైన నిదర్శనం” అని పేర్కొన్నారు.ప్రజా గొంతుక ప్రజల కోసం మాట్లాడుతుందిప్రజల కష్టమే మా కర్తవ్యం, ప్రజల గొంతే మా గౌరవం.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## భీమనపల్లి గ్రామంలో హనుమాన్ దీక్ష గోడ పత్రిక ఆవిష్కరణ.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ మండలం దామెర్ భీమనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయంలో శుక్రవారం హనుమాన్ దీక్ష గోడ పత్రికను ఆవిష్కరించారు. హనుమాన్ శక్తి జాగరణ సమితి మద్దిమడుగు పీఠాధిపతి జయరాం ఆదేశాల మేరకు మండల ప్రధాన కార్యదర్శి అంబల్ల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది .కార్యక్రమంలో చిలువేరు గోపాల్ , జి .లక్ష్మీనరసింహ , జి .శివ తాటికొండ శివ ,కన్నెబోయిన నాగరాజు ,కుంభం శ్రీనివాస్ రెడ్డి శేఖర్ పాల్గొన్నారు.

## డిసిసి పదవికి అవకాశం ఇవ్వాలని టిపిసిసి నాయకుడు బట్టు జగన్ యాదవ్ అభ్యర్థన



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి తానూ అర్హుడని టిపిసిసి నాయకుడు బట్టు జగన్ యాదవ్ అభ్యర్థించారు. శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో జరిగిన సృజన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఏఐసీసీ మాజీ కార్యదర్శి, నల్గొండ జిల్లా పరిశీలకుడు బిశ్వరంజన్ మహంతిని కలిసి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్ష పదవికి తనను పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బట్టు జగన్ యాదవ్ మాట్లాడుతూ, "దేశంలో మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను నేరుగా సేకరించి పారదర్శకంగా జిల్లా అధ్యక్షుడిని ఎంపిక చేయడం ఎంతో మంచి పరిణామం" అని అన్నారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమించిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు."నేను పాలమూరు యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు, బీసీ విద్యార్థి సంఘ అధ్యక్షుడిగా పనిచేశాను. గత 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి క్రమశిక్షణతో గ్రామ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా ఉన్నాను. పార్టీ ఏ పిలుపు ఇచ్చినా విజయవంతంగా పూర్తి చేశాను" అని వివరించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా అవకాశం కల్పిస్తే, పార్టీని బలోపేతం చేసి ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ రానున్న స్థానిక సంస్థల, పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో విజయవంతం చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రెండవసారి రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి తాను కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



## నల్లగొండ జిల్లా నెట్బాల్ జట్ల ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: అక్టోబర్:1769వ ఉమ్మడి నల్లగొండ జిల్లా బాలబాలికల నెట్ బాల్ జట్లను అనుముల మండలం హాలియా మున్సిపాలిటీలో ని టైం స్కూల్ నందు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో సుమారు ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి 200 మంది బాలబాలికలు పాల్గొనడం జరిగింది. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమం ను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి , మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ విమల,పాఠశాల డైరెక్టర్లు కోటి రెడ్డి మంద నరేందర్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ వర్ష అనుముల మండల పిడి వెంకటరామిరెడ్డి జిల్లా నుండి విచ్చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## బీసీ ల బంద్ ని విజయవంతం చేద్దాం



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:17తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే బీసీ రిజర్వేషన్ బందును విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుకుడాల ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.
42% బీసీలకు రిజర్వేషన్లు కల్పించేంతవరకు కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమలు చేపడతామని ఆయన అన్నారు.

### మంత్రి వివేక్ వెంకటస్వామి కృషితో ముంపు

## బాధితులకు న్యాయం



ప్రజా గొంతుక న్యూస్/చెన్నూరుకాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్‌వాటర్ కారణంగా నష్టపోయిన రైతులు, గ్రామాల కోసం సంవత్సరాలుగా పోరాడిన చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రస్తుత కార్మిక , గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మరోసారి తన హామీని నిలబెట్టుకున్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి మండలానికి చెందిన రైతులకు రూ.10 కోట్ల పరిహారం మంజూరు చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ముంపు బాధితులకు నిజమైన న్యాయం చేసింది.డిసెంబర్ 18 తర్వాత మొదటి విడత పరిహారం రైతుల ఖాతాల్లో జమ కానుంది.బ్యాక్‌వాటర్ వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు తాను కృషి చేస్తానని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

## సి పి ఆర్ పై 108 సిబ్బంది అవగాహన సదస్సు



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:17 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం హాలియా గ్రామంలో ఈరోజు ఉదయం 108 సిబ్బంది ఈఎంటి బ్రహ్మయ్య మరియు పైలట్ కిషోర్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది . అకస్మాత్తుగా గుండెపోటుకు కారణమైన క్షతగాత్రులను సిపిఆర్ ఉపయోగించి ప్రమాదం నుంచి ఎలా కాపాడాలో తెలియజేయడం జరిగింది మరియు ప్రమాద సమయంలో మెరుగైన వైద్య సేవలు కోసం 108 కి సమాచారం అందివ్వాలని 108 సిబ్బంది కోరారు

### ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో సీపీ ఆర్ పై

## అవగాహన ప్రోగ్రాం




ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు టెలి మానస్ ప్రోగ్రాం కండక్ట్ చేసిన డాక్టర్ రాములు నాయక్ డాక్టర్ పృథ్వి రాజు ప్రిన్సిపల్ బి జైదాస్ ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు సిపిఆర్ (హృదయ శ్వాస కోశ పునర్జీవజీవన)చర్య పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో మన చుట్టూ ప్రక్కల ఎవరికైనా హార్ట్ ఎటాక్ వచ్చి ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉంటే వారికి వెంటనే సిపిఆర్ ద్వారా మనిషి ప్రాణాలను రక్షించవచ్చును. టెలి మానస్ హెల్ప్ లైన్ నెంబర్ 14416 ద్వారా మరెన్నో విషయాలను తెలియజేస్తారు. ప్రభుత్వ గవర్నమెంటు హాస్పిటల్ దెందుకూరు డాక్టర్స్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి తౌరియా, ఆర్ లత, ఎస్ కె షహీన్ బేగం, యూ కృష్ణ, జి కృష్ణ సి ఎహె సాంబయ్య, జి విక్రమ్, బి ఉపేందర్, ఎం లాలయ్య టీ నాగరాజు టీ దేవదాస్ అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని యున్నారు.

### మండల స్థాయి ఆటల పోటీలకు షైన్ హై స్కూల్

## విద్యార్థుల ఎంపిక...



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల పరిధిలోగల రావినూతల హై స్కూల్ లో జరిగిన మండల స్థాయి క్రీడా(వాలీబాల్, కబడ్డీ ఖో-ఖో) సీనియర్స్ అండ్ జూనియర్స్ కేటగిరీ పోటీలలో షైన్ హై స్కూల్ విద్యార్థులు ప్రత్యేక ప్రతిభ కనబరిచి మండల స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ మొత్తం 11 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులతో పాటు ఎంపిక అయిన పిల్లలు అందరికి శుభాకాంక్షలు తెలిపారు.తరువాత జరిగే పోటీలలో కూడా ఇలాగే ప్రతిభ కనబరిచి మన మండలానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ.శ్వేత అడ్మినిస్ట్రేషన్ పి.నాగేశ్వరావు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకి మరియు పాఠశాల పి.ఇ.టి అయిన వి.రాజశేఖర్ కి అభినందనలు తెలిపారు.



### యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి మహీంద్రన్ మర్యాద పూర్వకంగా

## కలిసిన గ్రామ శాఖా అధ్యక్షులు తోటపల్లి స్వామి

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్బోనకల్:నూతనంగా డీసీసీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక చేయడానికి ఏఐసిసి పరిశీలకులుగా విచ్చేసిన కే మహేంద్రన్ మధిర ఏ బ్లాక్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఆ సమావేశానికి బోనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సభ్యులు హాజరై తమ అభిప్రాయాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు తోటపల్లి స్వామి గాంధీ పథము నియోజకవర్గ కన్వీనర్ పాసంగులపాటి కోటేశ్వరరావు ఉపాధ్యక్షులు బానోతు జ్వాలా కోశాధికారి గాలి రాము గౌడ్ సీనియర్ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు అంతోటి వెంకటేశ్వర్లు శ్రీమతి మంద హైమవతి శ్రీమతి జయకుమారీ అన్నేపాక అరుణ్ కుమార్ యువ నాయకులు అడ్వకేట్ వంశీ కృష్ణ యూత్ కాంగ్రెస్ సభ్యులు అంతోటి ముత్తు స్వామి మంద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



### కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు 42 శాతం వెంటనే

## అమలు పరచాలి

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు వబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అడ్డుగా ఉన్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు విమర్శించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మధిర వైయస్సార్ చౌరస్తా నందు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ బిసి, జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18న రాష్ట్ర బందును జయప్రదం చేయాలని, బీసీ బిల్లుపై కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన డిమాండ్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వంపై పోరాడతమని బిజెపి తీరును నిరసిస్తూ బంధు చేపడితే సంపూర్ణంగా సిపిఎం పార్టీ మద్దతు ప్రకటిస్తామని స్పష్టం చేశారు. కేంద్రంతో పోరాటం చేస్తేనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలవుతుందన్నారు. రిజర్వేషన్ల కోసం బందు ఫర్ జస్టిస్ పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పట్టణ మండల కార్యదర్శిలు పడకండి మురళి మందా సైదులు అనుమోలు భాస్కరరావు మల్లారం మాజీ సర్పంచ్ ఉపేందర్ రావు నాయుడు శ్రీరాములు రామ కిషోర్, ఎర్రిపోయిన రాము షేక్ సుకూర్, షేక్ జానీ శివయ్య, వెంకట నరసయ్య పట్టణ మండల కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 18 అక్టోబర్ 2025

# సాక్షి మీడియాపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలి





ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుప్రజల సమస్య లను వెలుగులోకి తీసుకొస్తున్న సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని మధిర పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరావు సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, సిపిఐ జిల్లా నాయకులు బెజవాడ రవి బాబు, బిజేపీ జిల్లా కార్యదర్శి కుంచం కృష్ణారావు మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి పాగి బాలస్వామి, చేకూరి వినోద్ యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి పై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా మధిర సాక్షి పత్రిక ఆర్ సి ఇంచార్జి అట్లూరి సాంబిరెడ్డి,సాక్షి మీడియా డివిజన్ రిపోర్టర్ చేకూరి వినోద్ ఆధ్వర్యంలో శుక్రవారం మధిర అంబేద్కర్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపినవారు మాట్లాడుతూ.ప్రజా సమస్యలను వెలుగు తీస్తున్నందుకే జర్నలిస్ట్ లపై ఏపీ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టారని వారు తీవ్రంగా ఖండిచారు. జర్నలిస్టుల సహకారతోనే అనేక రాజకీయ పార్టీ లు అధికారం లోకి వచ్చాయని వారు గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారం లో ఉన్న ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలను సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ప్రజల దృష్టికి తీసుకవచ్చారని దీనిని తట్టుకోలేకనే ఏపీ ప్రభుత్వం పోలీసుల చేత సాక్షి మీడియా పై వేధింపులకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు.అనంతరం జర్నలిస్టులు,రాజకీయ పార్టీ నాయకులు ప్లకార్డులు పట్టుకొని నల్ల బ్యాడ్జిలు ధరించి నినాదాలు చేసుకుంటా తహసీల్దార్ కార్యాలయం కు వచ్చి ఆర్ ఐ బాను ప్రకాష్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సాక్షి జర్నలిస్ట్ లు గంధం శ్రీనివాసరావు, వెంకన్న, రామారావు, వీరాస్వామి వివిధ పార్టీ నేతలు వై. వి అప్పారావు, అరెగ శ్రీనివాసరావు, యన్నం కోటేశ్వరరావు,తలుపుల వెంకటేశ్వర్లు, మునుగోటి వెంకటేశ్వర్లు, మంద సైదులు పడికంటి మురళి, చిలివేరు సాంబశివరావు, పాపట్ల రమేష్, సుమంత్,ఆర్యవైశ్య సంఘం మాజీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఇరుకుళ్ళ లక్ష్మినరసింహారావు,మాధవరపు నాగేశ్వరావు,ప్రజా సంఘాల నాయకులు ఆళ్ల కృష్ణా, గోవిందు, ఎమ్మార్పీఎస్ నాయకులు కనకపూడి శ్రీను మాదిగ, కూరపాటి సురేష్ మాదిగ, మారపాక ఆశీర్వాదం మాదిగ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అదూరి అబ్రహం,రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జంగా నరసింహ రెడ్డి టీవి రెడ్డి ఎల్.వి రెడ్డి జె. వి రెడ్డి బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు పట్టాభి రామ శర్మ, యూత్ నేతలు.వాల్మీకి పవన్ సీనియర్ జర్నలిస్ట్ లు ధనిశెట్టి శ్రీనివాసరావు రామోజీ యోగేష్ మిరియాల శ్రీనివాసరావు, మక్కెన నాగేశ్వరావు,రావిరాల శశి కుమార్, తాళ్లూరి అప్పారావు సుంకర సీతారాం,పల్లబోతుల ప్రసాదరావు వేములకొండ రాము, చల్లా శ్రీనివాస్ రెడ్డి,మువ్వా రామకృష్ణ,దుబాసి రాజేష్ కటికల శ్యామ్,కంచపోగు గణేష్, వేముల నవీన్,కె.కిషోర్, తలారి రమేష్,చల్లా నరసింహారెడ్డి ఇరుగు పుల్లారావు కందుకూరు నరేష్ కోట వెంకట్, రామారావు సాయి, కోన నరసింహ రావు సాక్షి యాడ్స్ ఇంచార్జ్ రవి తదితరులు పాల్గొన్నారు..

# 42% రిజర్వేషన్ బందుకు మద్దతు:




శంషాబాద్.ప్రజా గొంతుకబీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఈనెల 18న తెలంగాణలో జరగబోయే బీసీ బందుకు శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం మద్దతు ప్రకటించింది. జరుగనున్న బంద్ సందర్భంగా శంషాబాద్ బస్టాండ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమంలో మండల, టౌన్ మరియు ముదిరాజ్ సంఘ సభ్యులు అన్ని విధాలుగా పాల్గొనవలసినదిగా అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ పేర్కొన్నారు "రాష్ట్ర వ్యాప్తంగా బీసీల హక్కుల కోసం జరిగే ఈ బంద్ లో ప్రతి కార్యకర్త, సభ్యుడు చురుకుగా పాల్గొని తమ మద్దతును ప్రకటించాలి. 42% రిజర్వేషన్లు అమలు చేయడమే సమాజంలో సమానత్వం న్యాయం సాధించడానికి అవసరం" అని ఆయన అన్నారు.



# మూఢనమ్మకాలకు అడ్డాగా మారిన బైపాస్ రోడ్డు

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మున్సిపాలిటీలోని బట్టిగారి క్యాంప్ ఆఫీస్ నుండి ఎంప్లాయిస్ కాలనీ మీదుగా ఆత్కూరు వెళ్ళు బైపాస్ రోడ్డు మూఢనమ్మకాలు అడ్డగా మారినది బైపాస్ రోడ్డు దగ్గరలో ఉన్నటువంటి ఠాగూర్ గ్లోబల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణ ప్రాంతమైన మూడు రోడ్లు కూడాలని అడ్డాగా మార్చుకొని మూఢనమ్మకాలకు ఒక ప్రత్యేక ప్రాంతంగా ఏర్పాటు చేసుకొని అనేక కార్యకలాపాలు చేయటం జరుగుతుంది ఇక్కడ దగ్గర్లో ఉన్నటువంటి ఠాగూర్ గ్రోబుల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పిల్లలు మరియు ఇటుగా వెళ్ళు వాహనదారులు పాదాచార్యులు ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని పసిపిల్లలు పెద్దలు తిరుగు ప్రాంతాన్ని మూఢనమ్మకాలకు అడ్డాగా మార్చిన కొంత మంది వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని చిన్న పిల్లలు ఆట స్థలంగా ఉన్నటువంటి ప్రాంతాన్ని నిమ్మకాయలతో పసుపు కుంకుమతో నల్లకోళ్లతో నల్ల త్రాలతో ఎర్ర నీళ్లతో భయంకరంగా చేస్తూ ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని మధిర మున్సిపల్ కమిషనర్ కి మరియు పోలీస్ వారికి విజ్ఞప్తి చేస్తూ వెంటనే ఈ చర్యలు నిలిపివేయాలని ప్రజలు కోరడం జరిగినది.



# ఇందిరమ్మ రాజ్యంలోనె ఇండ్ల పంపిణీ సాధ్యం

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో గురువారం ఇందిరమ్మ ఇండ్లు కులకచర్ల చిన్నగెట్ దగ్గర హరిజన వాడాలో పోతగళ్ల మంగమ్మ నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి,ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గు వేసి ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చెలిమిళ్ళ ఆనందం,మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య,మార్కట్ డైరెక్టర్లు తమ్మలి రామచంద్రయ్య,నాగని ఎల్లయ్య,బిసి టౌన్ అధ్యక్షులు అయ్యాలగారి కృష్ణయ్య, పిరంపల్లి శ్రీనివాస్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, పోతగళ్ల రాములు,నాగని రాంచంద్రయ్య, వెంకటయ్య,ఆనంద్, దోరెపల్లి నర్సిములు,తదితరులు పాల్గొన్నారు.



# నీటి సమస్య తీర్చిన కడెం గారి ఆంజనేయులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 17 : మెదక్ జిల్లా.శివంపేట మండలం,రత్నాపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులకి నీటి సమస్య ఉందని తెలుసుకొని కండెగారి ఆంజనేయులు వెంటనే తన స్వంత డబ్బులతో ఎస్సీ కాలనీ పోచమ్మ గుడి దగ్గర ఉన్నటువంటి బోరు బావిని శుభ్రం చేసి మరియు మోటారు,కేబులు వైరు,స్టాటర్ మరియు పైపు బహుకరించి దించడం జరిగింది.అనునిత్యం గ్రామ ప్రజలలో ఉండి గ్రామ ప్రజలకి ఎలాంటి సమస్య ఉన్న తీరుస్తా అంటున్న కండెగారి ఆంజనేయులు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

## జాతి సమైక్యతకు ప్రతీక షోయబుల్లా ఖాన్ నేడు

# జయంతి ఉత్సవం



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణం శుక్రవారం జరిగిన షోయబుల్లా ఖాన్ 105వ జయంతి సంబరాలు నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ నిజాం నిదురించి . వీర తెలంగాణ పోరాటంలో భాగంగా తెలంగాణ బిడ్డలు మతాలకతీతంగా నిజాం నిరంకుశత్వానికి, దొరల ఆగడాలకు వ్యతిరేకంగా ఐక్యతతో ఉద్యమించారని ఇమ్రోజ్ పత్రిక సంపాదకుడైన షోయబుల్లాఖాన్.. నిజాం ప్రభుత్వ దారుణాలను ప్రజలకు వివరించి, తెలంగాణా పోరాటానికి అండగా నిలిచాడని తెలిపారు. షోయబుల్లాఖాన్ నిజాలు తెలపడాన్ని సహించలేని నిజాం బంటులు.. అర్ధరాత్రి మాటువేసి ఆయన్ని దారుణంగా హతమార్చారని తెలిపారు. వీర తెలంగాణ పోరాటాన్ని మత పోరాటంగా వక్రీకరించే వాళ్ళు షోయబుల్లాఖాన్ చరిత్ర తెలుసుకోవాలని వారు పేర్కొన్నారు. నిజాం నడిపిన మత రాజకీయాలను తిరస్కరించిన షోయబుల్లా ఖాన్, తెలంగాణ బిడ్డల వైపు నిలిచి.. మతాలు వేరైనా ప్రజల గోస ఒకటేనని ప్రకటించాడని వారు పేర్కొన్నారు. తన ప్రాణత్యాగంతో కొత్త చరిత్రను సృష్టించి.. తెలంగాణ గర్వించదగ్గ బిడ్డగా షోయబుల్లా నిలిచాడని వారు పేర్కొన్నారు. వీర తెలంగాణ యోధులు షోయబుల్లా, చాకలి ఐలమ్మల పోరాట స్ఫూర్తి ప్రజలకు జాతి సమైక్యతను బోధిస్తున్నదని, మత రాజకీయాలను తిరస్కరించి, అసలు సమస్యలపై నికరంగా పోరాడాలని తెలుపుతున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ మేధావుల ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, సింగరేణి ఐక్యవేదిక నాయకులు కైలాసం, ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాడి పోచన్న, మాడిశెట్టి సత్యనారాయణ, ఎండి రబ్బాని, పొనగంటి ఏసేపు, మాడిశెట్టి కుమారస్వామి, ఎండి షబ్బీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రబందుకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు




ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ శుక్రవారం సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ లు మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోర్టు స్టేను రద్దు చేసి జనాభా ప్రతి పాదికన రిజర్వేషన్స్ ఇవ్వాలని తెలంగాణ బీసీ ఐక్యవేదిక ఇచ్చిన రాష్ట్ర బంధు పిలుపును జయప్రదం చేయాలని ఈ బంధు లో వర్తక సంఘం వారు కుల సంఘాల వారు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు అన్ని పార్టీలు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మాణం చేసిన గవర్నర్ పార్లమెంటుకు పంపకపోవడం బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర అనీ చెప్పారు ఇప్పటికైన తెలంగాణ ప్రాంత బీజేపీ ప్రజా ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడాలని డిమాండ్ చేశారు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో సీపీఐ పార్టీరాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకయల లింగయ్య జిల్లా సమితి సభ్యులు మిట్ట పెల్లి పౌలు మామిడి గోపి కాదండీ సాంబయ్య ఎగుడ మొండి బోయపోతుల కొమురయ్య కుక్క దేవానంద్ మారపెల్లి రవి తోకల రాజన్న కరుకురు రాయలింగు పోటర్ల రాములు తదితరులు పాల్గోన్నారు



# పద్మశాలి సంఘం సంపూర్ణ మద్దతు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశం లో నేడు జరిగే రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన తెలంగాణ బీసీ ల బంద్ కు పద్మశాలి సంఘం స్వచ్ఛంద సేవా సంస్థ తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నదని పేర్కొన్నారు.పార్లమెంట్ లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ చేసి 9 వ షెడ్యూల్ లో చేర్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఈ సమావేశం డిమాండ్ చేసినది. బీసీ ప్రధాన మంత్రి అని చెప్పుకునే మోదీ కి అగ్రవర్ణాల పై ఉన్న ప్రేమ బీసీ ల పై ఎందుకు ఈ వివక్ష , దేశవ్యాప్తంగా 10 శాతం కూడా లేని అగ్రవర్ణాలకు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కల్పించడం ఎంత వరకు భావ్యం అని ప్రశ్నించారు, రాష్ట్రం లో 56 శాతంగా ఉన్న బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు అని అన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధతు కల్పించిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. రాష్ట్ర బీసీ బంద్ లో పద్మశాలీయులు అన్ని వర్గాల బీసీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క బంద్ ను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ సమావేశం లో అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, నాయకులు జంజీరల నారాయణ , అడిచర్ల రాజేశం , బొద్దున బాపురావు , చిప్ప రామస్వామి , వేముల అశోక్ , మామిడాల సత్యనారాయణ , దేవులపల్లి రామస్వామి , ఎం రామదాస్ , పరిష శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## 'ఇద్దరు పిల్లల' నిబంధనపై మేలైన చట్ట సవరణకు మద్దతు:



ప్రజా గొంతుక.శంషాబాద్: శాసన సభలో ఇటీవల 'ఇద్దరు పిల్లల' నిబంధనపై మేలైన చట్ట సవరణకి శాసన సంబంధిత చర్యలు తీసుకోవడాన్ని శంషాబాద్ మునిసిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ హర్షంతో స్వీకరించారు.అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, రాష్ట్ర ప్రగతి ప్రధానంగా జనాభా పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. అందుకే తెలంగాణ ప్రభుత్వం జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని 'ఇద్దరు పిల్లల' నిబంధనలో సమర్థవంతమైన చట్ట సవరణ చేపట్టింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవాళ్లకు పోటీ చేసే అవకాశం ఇవ్వడం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తుంది" అని అన్నారు. అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు, ఇతర పాలక వర్గాల సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ చట్ట సవరణ స్థానిక సంస్థల రాజకీయాలను సానుకూలంగా ప్రభావితం చేస్తుందని, ఎక్కువ సంతానం ఉన్నవాళ్లు పోటీ చేయడం ద్వారా ప్రజాస్వామ్య విలువల పునరుద్ధరణకి అవకాశం లభిస్తుందన్నారు.

## నల్లగొండ జిల్లా నెట్బాల్ జట్ల ఎంపిక





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: అక్టోబర్:17 69 వ ఉమ్మడి నల్లగొండ జిల్లా బాలబాలికల నెట్ బాల్ జట్లను అనుముల మండలం హాలియా మున్సిపాలిటీలో ని ట్రైం స్కూల్ నందు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో సుమారు ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి 200 మంది బాలబాలికలు పాల్గొనడం జరిగింది. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమం ను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి , మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ విమల,పాఠశాల డైరెక్టర్లు కోటి రెడ్డి మంద నరేందర్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపల్ వర్ష అనుముల మండల పిడి వెంకటరామిరెడ్డి జిల్లా నుండి విచ్చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## నూతన ఎంపీడీవో గా బాధ్యతలు తీసుకున్న మంజుల



గండీడ్ అక్టోబర్ 17 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల నూతన ఎంపీడీవో గా బాధ్యతలు తీసుకున్న మంజుల మేడం గారిని అంబేద్కర్ సంఘం ఎం ఆర్ పి ఎస్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. సూపరిండెంట్ హరిచంద్ర రెడ్డి, కప్లాపూర్ మాజీ ఎంపిటిసి ముశ్రీఫ ఆశన్న, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల్ చెన్నయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కామి వెంకట్ రాములు, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు హాస్నాబాద్ వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి రంగారెడ్డిపల్లి జె.వివేకానంద్, అడ్వకేట్ రాము నంగి శంకర్ పెద్దాపురం కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## చీకటిని నిర్మూలించి వెలుగులను నింపే పండుగ దీపావళి.వి.నరేందర్ రెడ్డి.




ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు ఆల్ఫోర్స్ లో ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు చీకటిని నిర్మూలించి వెలుగులను నింపి విజయనందించే పండుగ దీపావళి అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి అన్నారు. శు క్రవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, దీపావళి పండుగకు ఎంతో విశిష్టత ఉందని పురాతన కాలం నుంచి దీపాలు వెలిగించడంతో ఆ ఇంట్లో సిరిసంపదలు మెండుగా ఉంటాయన్నారు. అనంతరం విద్యార్థులచే లక్ష్మీదేవి పూజతో పాటు దీపావళి విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన నాటిక అందర్నీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు మండలాల్లో పర్యటించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవిప్రసాద్ చింతకాని మండల పరిధిలో గల కోమట్లగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ వేముల నర్సయ్య మరియు లచ్చిరెడ్డి ను పరామర్శించారు.అనంతరం ప్రొద్దుటూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ తుళ్లూరు స్వామి మనుమళ్ల పంచ కట్టు వేడుకకు హాజరైనారు.అనంతరం రామాపురం గ్రామంలో సిపియం నాయకులు గుడిపూడి వెంకటేశ్వర రావు తండ్రి మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించటం జరిగింది.అనంతరం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన పాస్టర్ ఆగమని ప్రకాష్ భార్య మరియు ఇద్దరు పిల్లలు ప్రమాదంలో మరణించగా వారిని పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతకాని మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు, మాజీ రైతుబంధు నాయకులు మంకెన రమేష్ మాజీ ఎంపీపీ రత్నాకర్,పార్టీ మండల నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, గడ్డం శ్రీను సామినేని అప్పారావు బోనకల్ మండలానికి చెందిన పార ప్రసాద్ బంధం నాగేశ్వరావు గద్దల వెంకటేశ్వర్లు,యంగలి కనకయ్య తదితర చింతకాని బోనకల్ మండలాల సంబంధిత గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.




## బీసీ జేఏసీ బందుకు ట్రస్మా మంచిర్యాల్ జిల్లా సంపూర్ణ మద్దతు.

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శుక్రవారం . నస్పూర్ ప్రెస్ క్లబ్, ట్రస్మా మంచిర్యాల జిల్లా కార్యవర్గం నిర్వహించిన ప్రెస్ మీట్ లో అక్టోబర్ 17. 18 అక్టోబర్ నాడు బీసీ జేఏసీ నిర్వహించే బందుకు సంపూర్ణ మద్దతు ఇస్తామని ట్రస్మా జిల్లా అధ్యక్షులు అజీజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల కోసం జరుగుతున్న ఉద్యమంలో భాగంగా మరియు బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ జె ఏ సి ఉద్యమ సంఘాల పిలుపుమేరకు శనివారం నిర్వహించే తెలంగాణ బంద్ లో ప్రైవేట్ విద్యాసంస్థలు పాల్గొనాలని, బందుకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మల్లెతుల రాజేంద్ర పాణి,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్,శ్యామ్ సుందర్ రెడ్డి జనరల్ సెక్రటరీ. రామకృష్ణ రెడ్డ కోశాధికారి.రేగేళ్ల ఉపేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్. ట్రాస్మా కార్యవర్గం పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గా నియమించండి



ముప్పిడి సైదులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గా నియమించాలని చౌటుప్పల్ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి సైదులు గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఒరిస్సా మాజి మంత్రి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుల ఎన్నికల అబ్జర్వర్ శరత్ రౌత్ కు దరఖాస్తు అందచేశారు. శుక్రవారం రోజు భువనగిరిలో జరిగిన సమావేశం లో చౌటుప్పల్ మండల నాయకులు పాల్గొన్నారు. సైదులు గౌడ్ మాట్లాడుతూ నేను సుమారు 30 సంవత్సరాలుగా పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్నానని తనకి జిల్లా అధ్యక్షులు పదవి కేటాయించాలని అబ్జర్వర్ శరత్ రౌత్ నీ కోరారు.ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శామకూర రాజయ్య,ఉండాడి సత్యనారాయణ,డాకోజీ లక్ష్మి నారాయణ,గవ్వల నర్సింగ రావు,కొయ్యడ నర్సింహా గౌడ్, బోయ యాదయ్య,తూర్పింటి రవి,తదితరులు పాల్గొన్నారు.

## పత్తి చేలకు తరలిస్తున్న బాల కార్మికుల విముక్తి




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :- అచ్చంపేట శివారులోని అడవి శాఖ కార్యాలయం సమీపంలో శుక్రవారం ఉదయం అధికారులు వాహనాలపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి చేలకు తరలి వెళ్తున్న బాల కార్మికులను గుర్తించి 36 మందిని విముక్తి చేశారు.ఈ చర్యను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఎ.హెచ్.టియు), సి టీం, కోనేరు ఎన్జీవో సంయుక్తంగా చేపట్టాయి. బాల కార్మికులను గుర్తించిన అనంతరం వారిని సురక్షిత స్థలాలకు తరలించారు.తనిఖీలలో ఎ.హెచ్.టియు సిఐ శంకర్, సి టీం ఎస్సై రజిత,ఏఎస్ఐ విజయలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ గౌడ్, పి.వెంకట్ రాములు, పిసి గోపాల్, కల్వకుర్తి సి టీం హెడ్ కానిస్టేబుల్ పద్మ, అచ్చంపేట సి టీం హెడ్ కానిస్టేబుల్ పద్మ, నాగర్ కర్నూల్ సి టీం హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్ పరీక్షల నిర్వహణ



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రజలకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో 829 మందికి పరీక్షలు నిర్వహించగా115 మంది ఆపరేషన్ లకు ఎంపికయ్యారు.వీరిలో 91 మంది ని హాస్పటల్ కి తీసుకెళ్లగా వారిలో 82 మందికి ఆపరేషన్ నిర్వహించారు.సెప్టెంబర్ 21 న కంటి ఆపరేషన్ లు చేయించుకున్న వారికి శుక్రవారం నాడు చౌటుప్పల్ పట్టణం లోని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యలయం లో కంటి డాక్టర్లు రివ్యూ క్యాంపు నిర్వహించారు.ఆపరేషన్ చేయించుకున్న తర్వాత కంటి పనితీరు ఎలా ఉందో పరీక్షించి సూచనలు సలహాలు ఇచ్చారు.

## తోడేళ్లు మేకల మందకు కాపలా ఉంటాయా?



స్థానిక ఎన్నికల్లో బీసీ ఓట్ల కోసం కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ కపట నాటకం అగ్రకుల జెండాలు దించండి, బహుజన జెండా, బీసీ ఎజెండా ఎత్తండి పాలను పాలు, నీళ్లను నీళ్ల చేయాలిబీసీ అన్యాయంపై బంద్ జరగాలి, గొంతెత్తి నిలదీయాలి బీసీల బంద్‌కు బీఎస్పీ స్వాగతం షాద్ నగర్. ప్రజా గొంతుక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పన కోసం తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు బహుజన సమాజ పార్టీ (బీఎస్పీ) స్వాగతం పలికిందని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ తెలిపారు. దేశంలో 52 ఏళ్ల కాంగ్రెస్, 16 ఏళ్ల బిజెపి పేరిట అగ్రకులాల పాలన జరిగిందని, రాష్ట్రంలో 11 ఏళు టిడిపి పేరిట కమ్మలు, 9 ఏళ్ల బిఆర్ఎస్ పేరిట వెలమలు పరిపాలన చేశారని, ఈ పార్టీలు రంగులు మారుస్తూ బీసీలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ అన్యాయం చేసి మోసం చేశాయని ఆయన ఆరోపించారు.అగ్రకులాలకు %జుబొ% రిజర్వేషన్ తెచ్చేందుకు కాంగ్రెస్, బిజెపి ఒక్కటైనప్పటికీ, బీసీల 42 శాతం రిజర్వేషన్ విషయంలో ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ కపట నీతి ప్రదర్శిస్తున్నాయని, బీసీల అభివృద్ధిని ఓర్వలేక వెనుకడుగు వేస్తున్నాయని విమర్శించారు. "తోడేళ్లు మేకల మందకు కాపలా ఉంటాయా?" అంటూ, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బీసీల అభివృద్ధి కోసం ముందడుగు వేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినప్పటికీ, బీసీ బిల్లును పార్లమెంట్‌లో పెట్టకుండా ఆలస్యం చేస్తూ బిజెపి తన బీసీ వ్యతిరేక వైఖరిని మరోసారి నిరూపించుకుందని, ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ కూడా బీసీ బిల్లుపై బిజెపిని ఒత్తిడి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ బీసీ వ్యతిరేక పార్టీగా నిరూపితమైందని ఆయన విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో బీసీ ఓట్ల కోసం ఈ పార్టీలు ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్నాయని, బీసీ సమాజం పాలను పాలు, నీళ్లను నీళ్లుగా వేరు చేసి, బీసీ ఉద్యమానికి స్వచ్ఛత చేకూర్చాలని పిలుపునిచ్చారు.అగ్రకుల పార్టీల జెండాలను దించి, బహుజన జెండా, బీసీ ఎజెండాను ఎత్తుకోవాలని, బీసీలపై జరుగుతున్న అన్యాయాలపై బంద్ జరగాలని, అగ్రకుల పార్టీలను గొంతెత్తి నిలదీయాలని దొడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. "జనాభా ఎంతో, వాటా అంతే" అనే సూత్రంతో బీఎస్పీ పనిచేస్తూ, బీసీలతోపాటు అణచివేయబడ్డ కులాల అధికార ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. రాజ్యాంగాన్ని చేతపట్టి శాంతియుత బంద్ చేపట్టాలని, లేనిపక్షంలో అగ్రకుల పార్టీలు కుట్రలు చేసి, బీసీ యువతపై పోలీస్ కేసులు పెట్టి, జైలు పాలు చేసి ఉద్యమాన్ని నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం18అక్టోబర్2025

## భారత సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి




ఎమ్మార్పీఎస్ డిమాండ్.... ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మధిర తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చట్టపరమైన చర్యలుతీసుకోవాలని ఎమ్మార్పీఎస్ గా డిమాండ్ చేస్తున్నాం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయ సూపరెంటెంట్ ఆర్ ఐ లకు వినతి పత్రం అందజేయటం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి పార్శపు ఏనుక మాదిగ మాట్లాడుతూ దేశంలో దళితుల పై దాడి జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేకల రాజా మాదిగ ఎం ఎస్ పి మండల అధ్యక్షులు యేసుపోగు ఇర్మియ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కనకపుడి శ్రీనివాస్ మాదిగ రాయబారపు దాసు మాదిగ మాదిగ ఎంఎస్పి మధిర మండల అధికార ప్రతినిధి ఇరుగు పుల్లారావు మాదిగ యువసేన నాయకులు కూరపాటి సురేష్ మాదిగ దోర్నాల ఆంజనేయులు మాదిగ గుమ్మడి రామారావు పల్లె పోగు స్వామి మాదిగలు తదితరులు పాల్గొన్నారు



## గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలి

–తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ ఐ ఎఫ్ టి యు అనుబంధం– –రాష్ట్ర సహాయ కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (ప్రజా గొంతుక): మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి వెంటనే పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతూ 17 అక్టోబర్ 2025న మల్దకల్ మండలం ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి గారికి ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం కాంట్రాక్ట్ ఔట్సో ర్సింగ్ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి వెంటనే పర్మినెంట్ చేయాలని, గ్రామపంచాయతీ విభాగంలో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, 2024 జనాభా ప్రకారం గ్రామపంచాయతీలో ఉద్యో గ సిబ్బంది కార్మికులను పెంచి పని ఒత్తిడి తగ్గించాలని, కనీస వేతనం 26,000 ఇచ్చి పిఎఫ్ ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని, వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. 2016 అక్టోబర్ 26 తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం దేశ వ్యాపితంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం వారు డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని విస్మరించి ప్రభుత్వ రంగ సంస్థలను బహిరంగంగా వేలం చేస్తూ, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చి కార్మికులకు మరణ శాసనం విధిస్తోందని వారు తెలిపారు. హిందూ సెంటిమెంట్తో దేశంలోని మెజార్టీ హిందువుల ఉపాధిని నరేంద్ర మోడీ ప్రభుత్వం దెబ్బతీస్తుందని వారు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, కోరారు.ఈ కార్యక్రమంలో బిజ్వారం గోవిందు బీరెల్లి నాగరాజు, మల్లెందొడ్డి రాములు,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసగాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి.ప్రజాగొంతుక//హత్నూర అక్టోబర్17//సైబర్ మోసగాళ్లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హత్నూర ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీసుస్టేషన్ లో ఈ నెల ఒకటవ తేదీన నమోదైన కేసులో సాంకేతిక ఆధారాలతో మోసాలకు పాల్పడిన ప్రధాన నిందితుడు




ఏ –2 గడ్డం ప్రకాష్ ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఏ 1 సంజయ్ తో కలిసి డక్ చార్ట్ క్లబ్ సోషల్ మీడియా ద్వారా ఒక వ్యక్తిని మోసం చేశారన్నారు.దీంతో వివిధ మార్గాల ద్వారా మొత్తం 10లక్షల 33వేల రూపాయలు వసూలు చేసి నట్లు నిందితులు ఒప్పుకున్నట్లు వారు పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా నిందితులనుండి 46000 నగదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని నిందితుని ఏ 2 గడ్డం ప్రకాష్ ను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.ప్రజలు ఇలాంటి ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.ప్రజలకు ఎలాంటి అనుమానాలు ఉన్నా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930ను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కేసు దర్యాప్తులో సమర్థవంతంగా వ్యవహరించిన జిన్నారం సిఐ నయీముద్దీన్ తో పాటు స్తానిక ఎస్సై శ్రీధర్ రెడ్డి , రైటర్ ప్రతాప్ లను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు

## బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం నేటి బంద్ విజయవంతం చేద్దాం : టిపిసిసి నాయకుడు బట్టు జగన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /హైదరాబాద్ :- రాష్ట్రంలో బీసీలకు శాతం శాతం రిజర్వేషన్ల అమలుకై కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని టిపిసిసి నాయకుడు బట్టు జగన్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు.బీసీలకు సముచిత హక్కులు కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పబద్ధంగా ముందుకు సాగుతోందని చెప్పారు. అయితే కొంతమంది కోర్టుల ద్వారా అడ్డంకులు సృష్టించడం, కేంద్ర ప్రభుత్వం మరియు ప్రతిపక్ష బిఆర్ఎస్ నుంచి సహకారం అందకపోవడం వల్ల ఈ అంశం ప్రజా పోరాటంగా మారాల్సిన పరిస్థితి ఏర్పడిందని



తెలిపారు.“ఇప్పుడు కాకపోతే ఇక ఎప్పుడూ సాధ్యం కాదు” అని బట్టు జగన్ వ్యాఖ్యానించారు. బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నేడు చేపట్టిన రాష్ట్ర బంద్కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని ప్రకటించారు.నేటి బంద్లో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తపరచాలని ఆయన పిలుపునిచ్చారు.

## రిజర్వేషన్లపై బిజెపి కపట నాటకం

సిపిఎం వలిగొండ అక్టోబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి బీసీలకు 42% రిజర్వేషన్లపై బిజెపి కపట నాటకం ఆడుతుందని బీసీలను మోసం చేస్తుందని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్.లు అన్నారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తుగా అరెస్ట్ చేయడాని ఆయన తీవ్రంగా ఖండించారు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో అన్ని పార్టీల ఆమోదంతో 42 శాతం రిజర్వేషన్ కోసం బిల్లును తీసుకొచ్చి గవర్నర్ పంపగా గవర్నర్ వద్ద ఆరునెలలుగా బిల్లుపై సంతకం చేయకుండా పెండింగ్లో




పెట్టారని అన్నారు గవర్నర్ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు భిన్నంగా వ్యవరించడం రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమేనన్నారు మరొకవైపు కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లుపై పార్లమెంట్లో చర్చించి చట్టం చేసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడానికి ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవరిస్తుందో సమాధానం చెప్పలని వారు డిమాండ్ చేశారు



## బీసీ బంద్ విజయవంతం చేయాలని పిలుపు

అచ్చంపేట బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు సాదే రాజు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో జనాభా ప్రాతిపదికన రావలసిన రిజర్వేషన్లలో జరుగుతున్న



అన్యాయాన్ని నిరసిస్తూ బీసీ సంఘాలు పిలుపునిచ్చిన తెలంగాణ బంద్ను విజయవంతం చేయాలని అచ్చంపేట బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు సాదే రాజు పిలుపునిచ్చారు. అచ్చంపేటలో జరగబోయే బంద్కు అందరూ సహకరించాలని కోరుతూ, స్థానిక శాసన సభ్యులు డా. వంశీకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పోకల మనోహర్, బీజేపీ రాష్ట్ర నాయకులు మొక్తాల రేణయ్య, అలాగే వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యాసంస్థల ప్రతినిధులను కలిసి మద్దతు కోరినట్లు తెలిపారు. అందరూ సంపూర్ణంగా బంద్కు మద్దతు ప్రకటించినట్లు సాదే రాజు, మండికారి బాలాజీ వెల్లడించారు. నేడు బంద్ సందర్భంగా అత్యవసర పరిస్థితులు మినహా ఇతర కార్యక్రమాలకు ప్రజలు హాజరుకాకూడదని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కాశన్న యాదవ్, బీసీ జేఏసీ కోశాధికారి అనిల్, కన్వీనర్లు బీసం ఆంజనేయులు, ఎలిమినేటి వెంకటేష్, వగ్గ శరన్ గౌడ్, కిట్టు పటేల్, డా. యుఎల్ చారి, వెంకటేష్, తొంబర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బందును విజయవంతం చేయాలి

బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణ యాదవ్ వలిగొండ అక్టోబర్ 17 ప్రజా గొంతుక ప్రతినిధి నేడు జరగనున్న రాష్ట్ర బీసీ బంద్ ను విజయవంతం చేయాలని బీసీ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు జినుకల కృష్ణ యాదవ్ అన్నారు ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య బీసీ సంఘాల జేఏసీ జిల్లా బందును విజయవంతం చేయడానికిప్రతి ఒక్కరు వ్యాపారస్తులు ప్రజలు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు



## బిసీ రిజర్వేషన్లను బీజేపీనే అడ్డుకుంటోంది

–కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (ప్రజా గొంతుక): రేపటి బంద్ బీజేపీకి వ్యతిరేకంగానే జరుగుతుందని,రేపటి బంద్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజ



కవర్గఇంచార్జీసరితమ్మతెలిపారు.సుప్రీంకోర్టు తీర్పుపై న్యాయ నిపుణులతో తెలంగా ణ కాంగ్రెస్ ప్రభుత్వంచర్చిస్తుందని,ఈనెల 23న కేబినెట్లో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని సరితమ్మ అన్నారు.

## స్థానిక సంఘాల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు పోటీ చేసేందుకు అవకాశం: జుర్కి రమేష్ పటేల్ ప్రత్యేక ధన్యవాదాలు

ప్రజా గొంతుక.హైదరాబాద్: స్థానిక సంఘాల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారికి పోటీ చేసే అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే శ్రీ టి. ప్రకాష్ గౌడ్ కి జుర్కి రమేష్ పటేల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జుర్కి రమేష్ పటేల్ మాట్లాడుతూ, “ఈ నిర్ణయం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తుంది. స్థానిక ఎన్నికల్లో ప్రతి అభ్యర్థికి సమాన అవకాశం కల్పించడం ద్వారా ప్రజల హక్కులు రక్షణ పొందతాయి. రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే శ్రీ టి. ప్రకాష్



గౌడ్ చూపిన చైతన్యం స్థానిక ఎన్నికలలో ప్రజల న్యాయ హక్కులను గౌరవించడం అవగాహనకు సూచిక” అని పేర్కొన్నారు.అధికారుల ఈ నిర్ణయాన్ని స్థానికులు సానుకూలంగా స్వీకరించి, అభినందనలు తెలిపారు.

## విజయవంతమైన జిల్లా అధ్యక్షుని ఎన్నిక అభిప్రాయ సేకరణకార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర స్థానిక రెడ్డి గార్డెన్స్ నందు నిర్వహించిన ఖమ్మం జిల్లా డీసీసీ నూతన అధ్యక్షుని నియామకం కొరకు అభిప్రాయ సేకరణ మధిర నియోజకవర్గం నుండి ఏ బ్లాక్ మధిర, బోనకల్, ఏరుపాలెం మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నుండి ప్రతి ఒక్కరిని విడి విడిగా పిలిచి అభిప్రాయ సేకరణ కార్యక్రమం ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్రన్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా మహేంద్రన్





మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుని ఎన్నిక పారదర్శకంగా జరగటం కోసం గ్రామస్థాయి నుండి ప్రతి కాంగ్రెస్ నాయకుల అభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోవివిధ మండలాల అధ్యక్షులు వివిధ హోదాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బిసి బంద్ ను విజయవంతం చేయండి..

ప్రజాగొంతుక//హత్నూర//అక్టోబర్17//నేడు రాష్ట్ర వ్యాప్త బీసీ బంద్ లో బాగంగా హత్నూర మండలంలో కూడా బీసీ బంద్ లో పాల్గొని బీసీ బంద్ శాంతియుతంగా విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకోసం జరిగే బీసీ బంద్ ను ప్రజలు,వ్యాపార వాణిజ్య సంస్థలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు



# దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీ

గండీడ్ అక్టోబర్ 17 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంభారత అత్యున్నత స్థాయి న్యాయస్థానం అయిటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ గారి మీద జరిగిన దాడి ని నిరసిస్తూ గండీడ్ మండల ఎం ఆర్ ఓ గారికి మెమొరాండం అందజేత పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు గండీడ్ మండలం లోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన దళిత బహుజన నాయకులు మండల ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం జిల్లా,మండల బాధ్యులు మరియు దళిత సంఘాల నాయకులు అందరు కలిసి ఎం ఆర్ ఓ మల్లికార్జున రావు గారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో. కామి వెంకట్ రాములు ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు గండీడ్,ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బోర్ కృష్ణయ్య, కొమిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, హస్నబాద్ వెంకటయ్య మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, ముశ్రీఫా ఆశన్న దళిత సంఘాల గౌరవ అధ్యక్షులు,గుముడాల చెన్నయ్య భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు,జూలపల్లి వివేకానంద్ ఎం ఆర్ పి ఎస్ అధికార ప్రతినిధి,వెంకటయ్య కొంరెడ్డిపల్లి, విజయ్ కుమార్ ఎం ఆర్ పి ఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, దొడ్డే రాము ఎల్ ఎల్ బి, నంగి శంకర్ డి. ఈ డి,పెద్దాపురం కృష్ణ బి. టిఈసిహెచ్ రాము కొంరెడ్డిపల్లి,బలిజ ఈశ్వరయ్య,తమ్మలి మల్లికార్జున్,వెంకటయ్య చెన్నయపల్లి తదితరులు పాల్గొన్నారు.



# దాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి

చౌటుప్పల్:( ప్రజా గొంతుక న్యూస్) శుక్రవారం రోజున చౌటుప్పల్ మండలం లోని ఐకెపి ధాన్యపు కొనుగోలు కేంద్రాలు పెద్దకొండూరు, చిన్నకొండూరు,గుండ్లభావిగూడెం,దామెర మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చౌటుప్పల్ యార్డ్ నందు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబందనల ప్రకారంగా నాణ్యమైన ధాన్యమును మార్కెట్ యార్డ్ కు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందవలసిందిగా రైతులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ,తహసిల్దార్ వీరాభాయి,మండల వ్యవసాయ అధికారి నాగరాజు,సభ్యులు చప్పిడి సంజీవ రెడ్డి,గౌస్ ఖాన్,బోయ వెంకటేష్,చిమ్మల వెంకట్ రెడ్డి,పిఏసిఎస్ చౌటుప్పల్ వైస్ చైర్మన్ చేన్నగొని అంజయ్య గౌడ్ ఎ పి ఎం యాదయ్య చౌటుప్పల్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# బిసి - బంద్ కు దళిత సంఘాల సంపూర్ణ మద్దతు తెల్పుతూ..

మండల దళిత సంఘాల అధ్యక్షులు కర్రే భరత్ కుమార్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పియస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల అనుసారంగా నేడు జరగనున్న బీసీ బంద్ కు దళిత సంఘాలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించాయని మండల దళిత సంఘాల అధ్యక్షులు కర్రే భరత్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ ను దళిత సంఘాలు సమర్థించాయని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం సామాజిక న్యాయానికి సంకేతమని తెలిపారు.ఈ బంద్ సామాజిక సమానత్వం కోసం జరుగుతున్న ఉద్యమం.అందువల్ల ప్రతి దళిత సంఘ నాయకులు,కార్యకర్త, యువజనులు చురుకుగా పాల్గొని ఈ బంద్ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తక్షణమే బీసీలకు న్యాయమైన వాటా కేటాయించే చర్యలు చేపట్టాలని,అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు లభించేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ సంఘాల ముఖ్య నాయకులు,అధ్యక్షులు,కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ ను విజయవంతం చేయండి

ప్రజాసంఘాల నాయకులు దామెరకొండ కొమురయ్య, మాదాసి సురేష్ పిలుపు ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ (అక్టోబర్ 17) :హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టి వేసినందుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంద్ ను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి దామెరకొండ కొమురయ్య ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పిలుపునిచ్చారు.ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో బంద్ కు సంబంధించిన వాల్ ఫోస్టర్లను వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాయమాటలు చెప్పి బీసీలను మోసం చేయాలని ప్రయత్నం చేస్తున్నాయని కామారెడ్డిలో ప్రకటించినట్లుగా విద్య,ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈ అంశాన్ని రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో పొందపరచాలని వారు డిమాండ్ చేశారు.బీసీల నోటికాడి ముద్దను లాక్కునేందుకు కొందరు అగ్రకులాలకు చెందిన వారు ప్రయత్నాలు చేస్తున్నారని వారి ప్రయత్నాలను తిప్పి కొట్టాలని వారు కోరారు.బిసీలు చేస్తున్న న్యాయబద్ధమైన ఉద్యమానికి ప్రజా సంఘాలు,కుల సంఘాలు,దళిత సంఘాలు మద్దతుగా నిలవాలని నేటి బంద్ లో వ్యాపార వాణిజ్య సముదాయాలతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గోని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు మిర్యాల కుమార్,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు గుండెబోయిన బిక్షపతి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నదులూరి రఘు మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ,సీనియర్ నాయకుడు అర్షం సుధాకర్ మాదిగ,వివిధ సంఘాల నాయకులు మోరే ఐలయ్య,మాదాసి ఎర్ర సూరయ్య,మాదాసి ప్రభాకర్, నాగారపు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.





# అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి నేతృత్వంలో గంజాయి మత్తుపదార్థాల అవగాహన కార్యక్రమం

చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అనే పోస్టర్ ను విడుదల చేశారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ శుక్రవారం/17భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలనుసారం మత్తు పదార్థాల వాడకంపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ, గంజాయి ఇతర మత్తు పదార్థాల విషయంపై ప్రజలు మౌనంగా ఉండకుండా నిశ్శబ్దాన్ని విడనాడాలని మాదకద్రవ్యాలపై ప్రజలకు అవగాహన చేపట్టే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని పాన్ షాపుల్లో అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి నేతృత్వంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. మత్తు పదార్థాల బారిన పడి యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన కోరారు. ఈ సందర్భంగా మండల ప్రజానీకంతో చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం అనే పోస్టర్ను విడుదల చేశారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ట్రినిటీ స్కూల్లో దీపావళి సంబరాలు

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో ముందస్తుగా దీపావళి సంబరాలు ఘనంగా చేశారు.స్కూల్లో ఉపాధ్యాయునిలో పిల్లల చేత దీపాలు వెలిగించి అనంతరము బాణాసంచా కాల్చారు టపాసులు పేల్చారు చిచ్చుబుడ్లు వెలిగించారు. పిల్లలు సంతోషాల మధ్య ఆనందంగా గడిపారు స్కూల్ ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జయిని మంజుల మాట్లాడుతూ చీకటిపై వెలుగు సాధించిన విజయం గా దీనిని జరుపుకుంటారు నరకాసురుని వధించిన తర్వాత ప్రజలు సంతోషంతో దీపాలు వెలిగించి బాలసంచ కాల్చి ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు అలాగే దీపావళి రోజున ఇంటి ముందు దీపములు వెలిగించి లక్ష్మీదేవిని పూజించడం కుటుంబ సభ్యులతో కలిసి పండుగ జరుపుకోవడం జరుగుతుందన్నారు పిల్లల చేత దీపములు వెలిగించారు నరకాసురుని చిత్రపటం దహనం చేశారు ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు మరియు సమన్వయకర్తలు లవ కుమారి అనూష పూజా రెడ్డి సుమలత స్వరూప భార్గవి చందన జ్యోతి శిరీష అనసూయ హారిక సింధు లావణ్య సంతోష రాణి తదితరులు పాల్గొన్నారు.




# బిసి బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు..

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి. ప్రజాగొంతుక//నర్సాపూర్//అక్టోబర్17// శనివారం రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బీసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపు తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగ బద్ధ హక్కులు కల్పించడానికి ,వారికి తగిన న్యాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. బీసీ జే ఏ సి చేపడుతున్న ఉద్యమం సమాజ హక్కుల సాధన దిశగా ముందడుగు వేసిందన్నారు. బీసీ లకు తగిన గౌరవం,ప్రాధాన్యత రావాలంటే అందరం ఒక్కటై బీసీ బంద్ ను విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.



# బిసి జెఏసి తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంధుకు బిసి నూర్ బాష్/దూదేకుల ముస్లిం సంఘం మద్దతు

షేక్ సత్తార్ సాహెబ్ నూర్ భాషా దూదేకులసంఘం జాతీయ అధ్యక్షులు ప్రజాగొంతుక (హైదరాబాద్ ప్రతినిధి అక్టోబర్ 17 )18-10-2025 శనివారం బిసి జెఏసి తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంధుకు మా బిసి నూర్ బాష్/దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం మరియు ఆల్ ఇండియా దళిత ముస్లిం ఎస్సీ రిజిస్ట్రేషన్ ఫోరం తరపున సంపూర్ణ మద్దతు తెలుపడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మన సోదరశోదరీమణులు అందరూ శాంతియుతంగా పాల్గొని బంధును విజయవంతం చేయాలని కోరుచున్నాము. నేను అనారోగ్య కారణాల వల్ల హార్టేటాకు వలన ఆపరేషన్ జరుగుట వలన బిసి జెఏసి తలపెట్టిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన లేక పోయినాను. అయినా నేను 18- 10- 2025 రోజు జరుగు రాష్ట్రవ్యాప్త బందుకు హాజరు అవడానికి ప్రయత్నం చేస్తున్నాను. ఈ ప్రతిష్టమకరమైన బంధును చేయబడుతున్న మా సోదరులు నిరంతర ఉద్యమకర్త జాతీయ అధ్యక్షులు మరియు గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ ఆర్ కృష్ణయ్య ,జాజుల శ్రీనివాస్ సోదరులు, మద్దతు తెలుపుచున్న మా సోదరులు శ్రీ మంద కృష్ణ మాదిగ , ఎన్ఎల్సీ శ్రీ అద్దంకి దయాకర్, ప్రొఫెసర్ కోదండ రామ్, ప్రొఫెసర్ విశ్వేస్వీర్ శ్రీ బెల్లం నాయక్ గార్లకు అన్ని కులసంఘాల నాయకులకు, అన్ని పార్టీల నాయకులకు ధన్యవాదములతో.ఇట్లు మీ అందరూ శ్రేయోభిలాషిషేక్ సత్తార్ సాహెబ్ జాతీయ అధ్యక్షులు నూర్ బాష్/దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం మరియు ఆల్ ఇండియా దళిత ముస్లిం ఎస్సీ రిజిస్ట్రేషన్ ఫోరం, హైదరాబాద్.





# ఘనంగా కామ్రేడ్ చింతల గోరయ్య వర్ధంతి

చౌటుప్పల్ :( ప్రజా గొంతుక న్యూస్) భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చిన్న కొండూరు శాఖ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ చింతల గోరయ్య వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మేడ్చల్ జిల్లా నాయకులు చింతల యాదయ్య మాట్లాడుతూ చిన్న కొండూరు గ్రామంలో ఆయుర్వేదిక్ వైద్యం చేస్తూ పార్టీకి ఎన్ని సేవలు చేసిన వ్యక్తి చింతల గోరయ్య వారి ముగ్గురు కుమారులను పార్టీకి అంకితం చేశారు పార్టీ వివిధ హోదాలలో కుమారులు పనిచేస్తున్నారు వారి ఆశయాలు కోసం కుమారులు మరియు గ్రామ శాఖ నిబద్ధత తోటి పనిచేసే వారి ఆశయాలు సాధించాలని కోరారు వారి కుమారుడు సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పార్టీ సహాయ కార్యదర్శి ఘర్ష నరసింహ చెరుకు అడవయ్య ఎలక రాజు యాదగిరి చెరుకు రమేష్ చింతల మధు తిగుల్ల మల్లయ్య చీమ కండ్ల రామచంద్రం చీమ కండ్ల ముత్యాలు చెక్క బిక్ష%శీ% మాంద్రకోటయ్య ఏర్పుల శేఖర్ ఒగ్గు గణేష్ కూతుర్లు అల్లుండ్లు మనవళ్లు మనవరాన్లు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 18 అక్టోబర్ 2025




# హస్తకళలను నేర్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందుదాం విష్ణుమూర్తి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలో కేంద్ర ప్రభుత్వం హస్తకళల విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన క్రాఫ్ట్ డెమాన్‌స్ట్రేషన్ అండ్ అవగాహన కార్యక్రమం శుక్రవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి విష్ణుమూర్తి మాట్లాడుతూ"భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు, హస్తకళలు ప్రపంచ దేశాలకు ఆదర్శం. విద్యార్థులకు చిన్ననాటి నుంచే హస్తకళలపై అవగాహన కల్పించడం అవసరం. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో సృజనాత్మకతను పెంపొందించి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి దోహదపడతాయి," అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మాతృభూమి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు ప్యారసాని రమాకాంత్ మాట్లాడుతూ"భారత ప్రభుత్వం గ్రామీణ ప్రాంత యువతకు స్కిల్ డెవలప్మెంట్, హస్తకళలపై శిక్షణా కార్యక్రమాలు అందిస్తోంది. ఈ సంవత్సరం తెలంగాణలోని కొండనాగులలో వర్క్‌షాప్ ఏర్పాటు చేయడం సంతోషకరం. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి," అన్నారు. హైదరాబాద్ హస్తకళల విభాగం ఇన్‌ఛార్జ్ అశోక్ మాట్లాడుతూ"ఆర్టిసన్ డిపార్ట్మెంట్ ద్వారా అర్హులైన కళాకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయడం, శిక్షణా శిబిరాలు నిర్వహించడం, బ్యాంకుల ద్వారా రుణాలు అందించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి," అన్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రెండవ రోజు హస్తకళల విశిష్టతపై వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించగా, ముగింపు రోజు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంబ్రాయిడరీ, పెయింటింగ్, కౌచ్లెస్, కేన్ అండ్ బ్యాంబూ వంటి హస్తకళలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబ్రహ్మం, ప్రసాద్, రమేష్ నాయక్, ట్రైనర్లు వెంకటమ్మ, పద్మ, గౌతమ్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలోని పెట్రోల్ బంకులలో మౌలిక వసతులు కల్పించాలి



జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 17 )మెదక్? పట్టణంలో పెట్రోల్? బంకులు తనిఖీ చేసిన జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం మెదక్? జిల్లా వ్యాప్తంగా అన్ని పెట్రోల్? బంకుల్లో వినియోగదారుల సౌకర్యార్థం అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ఈ విషయంలో ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని పెట్రోల్? బంకుల్లో వసతులు తదితర వివరాలపై ఆయన శుక్రవారం మెదక్? పట్టణంలోని రాందాస్? చౌరస్తాలో ఉన్న యజ్ఞయ్య భారత్? పెట్రోలియం బంకును అదనపు పౌరసరఫరాల అధికారి నిసార్?, అధికారి నాగరాజుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్? బంకులో ఉన్న స్టాకు, పెట్రోల్?, డీజిల్? వివరాలను పరిశీలించారు. అలాగే పెట్రోల్? బంకులో యూపీఐ సేవలు అందుబాటులో లేకపోవడంతో వెంటనే వినియోగదారుల సౌకర్యార్థం యూపీఐ, స్వైప్? సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అక్కడ ఉన్న మేనేజర్?, సిబ్బందిని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలోని అన్ని పెట్రోల్? బంకులలో మూత్రశాలలు, తాగునీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం సూచించారు. ఈ విషయంలో అన్ని పెట్రోల్ బంకులను తనిఖీ చేయనున్నట్లు ఏమైనా ఇబ్బందులు ఉంటే జరిమానాలు విధించడంతో పాటు సీజ్? చేస్తామని ఈ విషయంలో పెట్రోల్? బంకుల యాజమాన్యాలు వెంటనే అన్ని బంకులలో మౌలిక వసతులు కల్పించాలని నిత్యానందం తెలిపారు. వినియోగదారుల నుంచి పెట్రోల్?, డీజిల్? విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటించడంతో పాటు వారితో మర్యాదగా ప్రవర్తించాల్సిందిగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానందం సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్? అధికారి నిసార్?, అధికారి నాగరాజు తదితరులు ఉన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ అక్టోబర్ 17 ప్రజా గొంతుక వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ మార్కెట్లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు అధైర్యపడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ప్రజా ప్రభుత్వమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బీమా నాయక్ తహసిల్దార్ దశరథ ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఏవో అంజనీదేవి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఆర్ఆర్ ఇమేజ్ అండ్ ఫీటల్ మెడిసిన్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 17)సూర్యాపేట : అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా మెరుగైన వైద్య సేవలు అందించి మన్ననలు పొందాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్ ఇమేజ్ అండ్ ఫీటల్ మెడిసిన్ సెంటర్ ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ఆర్ఆర్ ఇమేజ్ అండ్ ఫీటెల్ మెడిసిన్ సెంటర్ ను ఏర్పాటు చేసిన డాక్టర్ రాకేష్, డాక్టర్ రేవతిని అభినందించారు. ఈ నెల 25న హుజూర్ నగర్ లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దాదాపుగా 150 ప్రైవేటు కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయని తెలిపారు. 2వేల నుంచి 5వేల వరకు ఉద్యోగ అవకాశాలు యువతకు లభించే అవకాశం ఉందన్నారు. అనంతరం డాక్టర్ మట్టా రాకేష్ మాట్లాడుతూ ఆర్ఆర్ ఇమేజ్ అండ్ ఫీటల్ మెడిసిన్ సెంటర్ లోఅల్ట్రా సౌండ్ స్కాన్, డాప్లర్ స్టడీస్, ఫెటల్ స్కాన్స్, ఫెటల్ ఇంటర్వెన్షన్స్,రేడియోలాజికల్ ఇంటర్వెన్షన్స్, జెనెటిక్ అండ్ బ్లడ్ టెస్ట్ లు, సిటీ స్కాన్ సేవలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా నూతనంగా ఏర్పాటు చేసిన తమ మెడిసిన్ సెంటర్ ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, పీసీసీ నాయకులుసీహెచ్.లక్ష్మీనారాయణ రెడ్డి,డాక్టర్ జాస్తి సుబ్బారావు,మట్టా పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,డాక్టర్ మట్టా రాకేష్, డాక్టర్ చందు రేవతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి.అంజద్ అలీ,నాయకులు చింతమల్ల రమేష్, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, రావుల రాంబాబు,మేకల శ్రీనివాస్, బైరు శైలేందర్, నాగుల వాసు,రంగు దిలీప్ కుమార్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన జాయింట్ డైరెక్టర్.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయాన్ని జాయింట్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ బి.సంధ్య సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయాన్ని శుక్రవారం రోజున సందర్శించగా మున్సిపల్ కమిషనర్ రమేష్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం లో పలు అంశాలపై కమిషనర్ తో చర్చించి 8వ వార్డు మార్కండేయ కాలనీ లోని డంపింగ్ యార్డు ను పరిశీలించి ,బయోమైనింగ్ కోసం కావల్సిన ఏర్పాట్లను త్వరితగతిన అప్పగించిన ఏజెన్సీ సాగర్ మోటార్స్ లిమిటెడ్ వారి ద్వారా పనులు వేగవంతం చేయాలని అందుకు గాను తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను ఆదేశించడమైనది. నూతన డంపింగ్ యార్డ్ స్థలం ఏర్పటు కొరకు కమిషనర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ , మేనేజర్ అలీమొద్దీన్ , ఎంఎఈ రాజ్ కుమార్ ,ఇంచార్జీ శానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీ సంఘాల ఐక్యతారాగం నేడు బంద్ కు సహకరించాలని వినతి

ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది అక్టోబర్ 17) మెదక్ లో బీసీ ఉద్యమం రాజుకుంది. రాష్ట్ర వ్యాప్త ఉద్యమంలో భాగంగా శనివారంనాడు బంద్ నిర్వహించాలని బీసీ సంఘాల నేతలు నిర్ణయించారు. బంద్ కు అన్నీ వర్గాలు సహకరించాలని పిలుపునిచ్చారు. మెదక్ పట్టణంలోని టీఎన్ జీఓల భవనంలో బీసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ ల అంశంపై చర్చించారు. రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి స్థానికంగా ఎప్పటికప్పుడు మద్దతు పలకాలని నిర్ణయించారు. బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చి చట్టబద్ధమైన రక్షణలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లకు లేని ఇబ్బందులు బీసీలకు ఎందుకు అని ప్రశ్నించారు. సామాజికంగా వెనుకబడ్డ బీసీ వర్గాల ప్రయోజనాల కోసం అన్నీ కులాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కొండన్ సురేందర్ గౌడ్, చింతల నర్సింలు, శంకర్ గౌడ్, మామిళ్ల అంజనేయులు, రామస్వామి, క్రిష్ణ, మంగ మోహన్ గౌడ్, మహ్మద్ హాఫీజ్, గౌస్ ఖురేషి, మానవ హక్కుల వేదిక నేత షెక్ అహ్మద్ పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్



ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ (అక్టోబర్ 17) : హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సొసైటీ చైర్మన్ నకినబోయిన రాధిక - రమేష్ కుమార్తె చందన కు, అగ్రంపాడ్ లోని జిఆర్ఎస్ కన్వెన్షన్ హాల్లో నూతన వస్త్రా ఫల పుష్పాలంకరణ , కుమారుడు గణేష్ కు నూతన పట్టు వస్త్రధారణ కార్యక్రమానికి పరకాల నియోజకవర్గ బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా వారితోపాటు బిజెపి మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మండలం లో బీసీ బందుకు జేపీసీ నాయకులు పిలుపునిచ్చారు



జగిత్యాల జిల్లా అక్టోబర్ 17 ప్రజా గొంతుక న్యూస్ రేపటి రాష్ట్ర బంద్ ను విజయవంతం చెయ్యాలని కోరుతూ మల్లాపూర్ మండల కేంద్రంలో బీసీ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక వెంకటేశ్వర దేవాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, బీసీలకు 42% రిజర్వేషన్లు వచ్చే వరకు బీసీలంతా ఐక్యంగా పోరాడాలని, పార్టీలకతీతంగా కొట్లాడాలని కోరారు. రేపు అందరు స్వచ్ఛందంగా వ్యాపార సముదాయలు, విద్యా సంస్థలు అన్ని బంద్ చేసి సహకరించాలని కోరారు



# రిటైర్డ్ టీచర్ కొండయ్య సార్ కి నివాళులర్పించిన నాయకులు

గండీడ్ అక్టోబర్ 17 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుడుముల కొండయ్య రిటైర్డ్ టీచర్ చనిపోయిన వార్త తెలిసిన వెంటనే స్థానిక మండలం టీఎస్ యుటిఎఫ్ నాయకులు కొండయ్య సార్ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి అతని పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, సీనియర్ నాయకులు జిహెచ్ఎం రవిబాబు, పి.ఎస్ హెచ్ఎం సేవియా నాయక్, రమేష్, ఎ.వి రాములు, విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసినందుకు కృతజ్ఞతలు. "కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఎఫ్.ఎం షౌకత్ అలీ"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:17:: మద్దూరు న్యూస్::ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ పిల్లలు ఉన్నా కూడా పోటీ చేయవచ్చని ఇద్దరు పిల్లల నిబంధనను కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్గం ఎత్తివేసినందుకు, కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల సీనియర్ నాయకులు "ఎఫ్ఎం షౌకత్ అలీ" హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు, పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుండి ముగ్గురు పిల్లలు ఉన్న నాయకులు ఎంతో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను గెలిపిస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతు అందరి మన్ననలు పొందుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవాళ్లకు పోటీ చేసే అవకాశం ఇవ్వడం ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేస్తుందని, ఇద్దరు పిల్లల జీవోను ఎత్తివేస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం పట్ల వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు క్యాబినెట్ మంత్రులు, ఇతర పాలక వర్గాల సభ్యులకందరికి ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వారు తెలియజేశారు. గ్రామ గ్రామాన హస్తం పార్టీ జెండా ఎగురవేస్తామని అన్నారు.



# ప్రతిక స్వేచ్ఛకు సంకెళ్లు.. ప్రజాస్వామ్యానికి చేటు




–ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పత్రికలు స్వేచ్ఛగా పనిచేయగల సమాజంలోనే ప్రజాస్వామ్యం పరఢవిల్లుతుంది. అటువంటి ప్రతిక స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తే ప్రజాస్వామ్యానికి చేటు చేసినట్లేనని పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సాక్షి ఎడిటర్ పై ఏపీ పోలీసులు వేధింపులు, అక్రమ కేసులకు నిరసనగా తెలంగాణ స్తూఫం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతర రాజీవ్‌రహదారి పై వివిధ ప్రజాసంఘాలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఏపీ ప్రభుత్వానికి, ఏపీ పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ప్లేకార్డులు ప్రదర్శించారు. ఈసందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ..విమర్శనాత్మకమైన, స్వతంత్రమైన, పరిశోధనాత్మకమైన పత్రిక స్వాతంత్ర్యం ఏ ప్రజాస్వామిక రాజ్యానికైనా జీవనాడి వంటింది అని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత నెల్సన్ మండేలా చెప్పారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాల్లో ఒకటైన మీడియా ప్రతిపక్ష పాత్ర పోషించడం సర్వసాధారణం. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్నారనే కక్షతో సాక్షి పై కత్తికట్టి, సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి పై పోలీసుల వేధింపులు చేయటం సరికాదు. పత్రికల్లో సమాజంలో జరుగుతున్న వివిధ అంశాలను ప్రచురిస్తుంటారు. దాని పై ప్రభుత్వానికి ఏవైనా అభ్యంతరాలుంటే వివరణ ఇవ్వాలి. తప్ప కేసులు బనాయించి బెదిరించాలని చూడటం పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. బీఎన్ఎస్ 179(1) వంటి అసంబద్ధమైన సెక్షన్ల కింద నోటీసులు ఇవ్వటం, సోర్స్ వివరాలను అడగటం వంటి చర్యలు అధికార దుర్వినియోగం పరిధిలోకి వస్తాయని సుప్రీకం కోర్టు రోమేష్ థాపర్, ఆర్ణబ్ గోస్వామి, న్యూస్‌క్లిక్ కేసులల్లో సుప్రీంకోర్టు వ్యాఖ్యనించింది. ఐన ముఖ్యమంత్రి చంద్రబాబు అనుసరిస్తున్న ధోరణులు హిట్లర్, ముస్సోలిని లాంటి నియంత పోకడలను తలపిస్తూ మీడియా గొంతుకను నొక్కాయాలని చూస్తున్న ప్రభుత్వ వైఖరిని ముక్తకంఠంతో ఖండించటం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. ఇది కేవలం సాక్షి సమస్య కాదు. ఈరోజు ఇది సాక్షికి సమస్య కావచ్చు. పాత్రికేయులు, ప్రజాస్వామిక వాదులు మేల్కొనకోకపోతే ఇది రేపు అందిరికి, ముఖ్యంగా ప్రజాస్వామ్యంకు పెనుసమస్యగా పరిణమిస్తుందన్నారు. అందుకే పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ తరుపున ఈ నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రభుత్వాలు పత్రికా స్వేచ్ఛ పై దాడి చేయడం దారుణమని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయి. ప్రభుత్వం చేసే తప్పిదాలను ఎత్తి చూపితే ప్రభుత్వం దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేయడం హేయమైన చర్ అన్నారు. సుప్రీం కోర్టు గైడ్ లైన్సుకు విరుద్ధంగా పత్రికల్లో వచ్చిన వార్తల సోర్సు వివరాలు అడగడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. సాక్షి ఎడిటర్ పై కక్ష సాధింపు చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. విచారణ పేరుతో సాక్షి కార్యాలయాల్లో పోలీసులు హల్చల్ చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అన్నారు. ఈకార్యక్రమంలో ఆరెల్లి మల్లేష్, ఎర్రోజు వేణుగోపాల్ , బెజ్జంకి నరేష్ ,కాల్వ రమేష్, ముద్దసాని సమ్మయ్య, మోత్కూరి శ్రీనివాస్, కీర్తి రమేష్, లైశెట్టి రాజు , కేతిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, ఆరుకుటి మల్లేష్ యాదవ్, అడ్డగుంట రాజేందర్, మర్రి సతీష్‌రెడి,కొయ్యాడ తిరుపతి,మొగిలి, కత్తెర్ల చందర్, మేకల సంతోష్, వెంకటేష్ , మరుపాక అంజయ్య, సంకే రాజు, తోట సతీష్, చందర్, ప్రసాద్ , దొమ్మటి రాజేష్, నల్లాపు తిరుపతి, తిరుమల సురేష్, నాగపూర్ తిరుపతి, హరిప్రసాద్, మామిడాల కుమార్, గాదె బాలయ్య, తాళ్ల రమేష్, గుర్రం వంశీ, జంగ సంపత్ యాదవ్, గొర్రె తిరుపతి, ముంజే శ్రీనివాస్, అమర్, శ్రీనివాస్, బాలయ్య, వినయ్, కుమార్, శ్రీనివాస్, వామపక్ష నాయకులు కల్లేపల్లి అశోక్, సీపల్లి రవీందర్, మానస్ కుమార్, బీఆర్ఎస్ నేతలు ఉప్పు రాజ్ కుమార్, పెంచల శ్రీధర్, బొడ్డుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రాష్ట్ర బంద్ కు డిహెచ్పిఎస్ సంపూర్ణ మద్దతు.

జగిత్యాల జిల్లా అక్టోబర్ 17 ప్రజా గొంతుక న్యూస్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంధు పిలుపుకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు దళిత హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ తెలిపారు. పెగడపల్లి మండల కేంద్రంలో సంపూర్ణ మద్దతు తెలుపుతూ డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రధాన కూడలిలో కార్యకర్తలతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూమేశ్వర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42'/. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర బీజేపీ అధికార ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు.హైకోర్టు ఇచ్చిన తీర్పు బీసీలను నిరాశ పరిచిందని ఆవేదన వ్యక్త పరిచారు.బీసీ రిజర్వేషన్ బిల్లు అమలయితే విద్యార్థులకు, రాజకీయ నిరుద్యోగులకు, నిరుద్యోగ యువతి యువకులకు పేద బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని అన్నారు. బీసీ బందుకు దళిత కుల పోరాట సమితి ప్రత్యక్షంగా పాల్గొంటుందని బీసీ బందుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్, డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాచర్ల సురేష్, గర్వందుల రాజశేఖర్, జుట్టు శేఖర్, సిగిరి రాజకుమార్, సిపెల్లి బాబు, పాదం కొమురయ్య, బైర రాజయ్య,తోడేటి సంజీవ్, మహమ్మద్ నబి, బొమ్మన సతీష్, జూపాక అరవింద్, ఆవుల తిరుపతి. బొమ్మెన రవి, ఎండి మౌలానా. బొమ్మన రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయవయోవృద్ధుల దినోత్సవదినోత్సవసభలిలో పాల్గొనబీజేపీ నాయకులు గాలి సంపత్ యాదవ్



మేడ్చల్ ప్రజా గొంతుక సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నగరం, దమ్మాయిగూడ నందు అసోసియేషన్ అధ్యక్షులు టి.కృష్ణస్వామి, ప్రధాన కార్యదర్శి బి.బానయ్య మరియు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ సభ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ.. వృద్ధులు అంటే వడలిన శరీరం నెలకు ఒకసారి తీసుకునే..... పెంచనుదారులు కారు. మన భావితరాలకు అనుభవాల నిధి!!మన జీవితం మార్గ నిర్దేశకులు!!ప్రతి సంవత్సరం అక్టోబర్ 1వ తేదీన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ఇలాంటి అత్యంత విలువైన వ్యక్తులైన వయోవృద్ధులను సత్కరించడానికి, గౌరవించుకోవడం అనేది అద్భుతమైన అవకాశం.మన పెద్దలు మనకు కేవలం తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మలు మాత్రమే కాదు – వారు మనకు జ్ఞానం, అనుభవం, సంస్కారం, విలువలు నేర్పిన గురువులు కూడా.......వారి కష్టంతో, త్యాగంతో, ప్రేమతోనే మనం ఈరోజు ఉన్నత స్థితికి చేరుకోగలుగుతున్నాము.అయితే నేటి వేగవంతమైన జీవితంలో వయోవృద్ధులను చాలామంది మరిచిపోతున్నారు, వారిని ఒంటరిగా వదిలేయడం, వారి భావాలను అర్థం చేసుకోకపోవడం ఒక బాధాకరమైన విషయం. మనందరం ఒక విషయం గుర్తుంచుకోవాలి ు నేడు మనకు పెద్దలు ఉన్నట్లే, రేపు మనమూ పెద్దలమే అవుతాము. అందుకే వయోవృద్ధుల పట్ల ఆప్యాయత, గౌరవం, ఆదరణ చూపడం మన కర్తవ్యంగా భావించాలి. వారితో సమయం గడపాలి, వారి మాటలు వినాలి, వారికి ప్రేమానురాగాలను పంచుతూ వారి శేషా జీవితాన్ని సుఖసంతోషాలతో ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది కాబట్టి మనమందరం దీనికి కట్టుబడి ఉండి వారి అనుభవాలకు విలువనిస్తూ ఈ ప్రయాణాన్ని కొనసాగించాలి. ఈ సందర్భంగా వయోవృద్ధులకు సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందజేయడం జరిగింది.అదేవిధంగా ఆట పాటల పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులను అందజేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌరవనీయులు శ్రీ తోటకూర వజ్రేష్, యాదవ్ దమ్మాయిగూడ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు తోట నరేష్ పటేల్, రాష్ట్ర సీనియర్ సిటిజన్ అధ్యక్షులు డాక్టర్ నాగేశ్వర్ రావ్, వివిధ పార్టీల నాయకులు దమ్మాయిగూడ మరియు నాగారం గౌరవనీయులు పెద్దలు వివిధ రంగాల కవులు, కళాకారులు, మాజీ జవాన్లు, ఉపాధ్యాయులు, యోగా గురువులు సీనియర్ సిటిజన్ సభ్యులు, వివిధ కాలనీల వాసులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది జయహో మన వయోవృద్ధులు!

# బీసీరిజర్వేషన్అడ్డుకుంటు న్నది బిజెపి ప్రభుత్వం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ శుక్రవారం.అక్టోబర్/17జరగబోయే రాష్ట్రవ్యాప్త బందుకుకాంగ్రెస్ సంపూర్ణ మద్దతు కమిటీబీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నది బిజెపి ప్రభుత్వం బీసీ బంద్ కు కాంగ్రెస్ మద్దతు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు నమస్కారం.జరగబోయే బీసీ బంద్ కు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన ఆదేశాల మేరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా కాంగ్రెస్ పార్టీ తరపున బీసీ బంద్ కు పూర్తి మద్దతు తెలుపుతూ, అన్ని స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బంద్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రమే.బిజెపి నైజం రాష్ట్ర ప్రజలకే కాదు, దేశం మొత్తానికీ బహిర్గతమైంది.రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షంగా రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని కలిసి ఈ అంశంపై విజ్ఞప్తి చేసేందుకు పదేపదే లిఖితపూర్వకంగా అభ్యర్థించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు అనుమతి ఇవ్వకపోవడం దురదృష్టకరం.అందువల్ల, బీసీ హక్కుల పరిరక్షణ కోసం, బిజెపి వైఖరిని వ్యతిరేకిస్తూ రేపు జరిగే బీసీ బంద్ నిరసన కార్యక్రమంలో అందరూ చురుకుగా పాల్గొనాలని కోరుతున్నాను.పొదెం వీరయ్య అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీభద్రాద్రి కొత్తగూడెం జిల్లా.



# గంజాయిపై ప్రత్యేక దాడులు

పాలు, పాన్ షాపులపై పోలీసుల నిఘా ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 17 /రామవరం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చే లక్ష్యంలో భాగంగా, జిల్లా పోలీస్ అధికారి రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు విస్తృత చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా, అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు 'చైతన్యం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.రామవరం , రుద్రంపూర్ ప్రాంతాల్లోని కొన్ని పాన్ షాపులలో గంజాయిని కలిపి విక్రయిస్తున్నారేమో అనే అనుమానం తో అప్రమత్తమైన టూ టౌన్ పోలీసులు అక్టోబర్ 17 శుక్రవారం వివిధ పాన్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.గంజాయి మహమ్మారిని జిల్లా నుండి పూర్తిగా నిర్మూలించడానికి పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని, ఈ ప్రయత్నంలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని టూ టౌన్ సీఐ డి ప్రతాప్ తెలిపారు. ముఖ్యంగా రామవరం, రుద్రంపూర్ ప్రాంతాల ప్రజలు ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

# బీసీ బంద్‌కు కాంగ్రెస్ పూర్తి మద్దతు.



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి. మెదక్ జిల్లా. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం అక్టోబర్ 18 శనివారం రోజున బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు మెదక్ జిల్లా శివంపేట మండలం, కొంతన్ పల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగబద్ధ హక్కులు కల్పించడానికి, వారికి న్యాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. బీసీ జేఏసీ చేపడుతున్న ఉద్యమం సమాజ హక్కుల సాధన దిశగా ముందడుగని పేర్కొన్నారు.బీసీలకు తగిన గౌరవం, ప్రాధాన్యం రావాలంటే అందరం ఒక్కటై బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చరు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై





దాడి చేసిన వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం హుజూర్ నగర్ పట్టణం లోని ఎమ్మార్వో ఆఫీస్ నందు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ. దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై ఇట్లాంటి దాడి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా బలమైన చట్టం చేయాలని. భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పై దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని. హుజూర్ నగర్ పట్టణ తాసిల్దార్ కార్యాలయం నందు వినతి డిప్యూటీ కత్తుల నాగేందర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హుజూర్ నగర్ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ హుజూర్ నగర్ పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందం నాగరాజు మాదిగ. సూర్యాపేట జిల్లా ఎంజెఎఫ్ ఉపాధ్యక్షులు ఒగ్గు వికాశ మాదిగ. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద వెంకటేశ్వర్లు మాదిగ. రేడపంగు వెంకటేశ్వర్లు మాదిగ. హుజూర్ నగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి సోమపంగు రవీంద్ర మాదిగ. ఎమ్మార్పీఎస్ హుజూర్ నగర్ మండల అధ్యక్షులు మేరుగ మట్టపల్లి.మండల అధికార ప్రతినిధి చెడపంగు విజయ్ మాదిగ.సింగారం గ్రామశాఖ అధ్యక్షులు అశోక్.బురుగుగడ్డ గ్రామశాఖ అధ్యక్షులు చింత వినోద్ కస్తాల సాయి. కస్తాల శంకర్. చింత వెంకటేశ్వర్లు. చింత నరసింహరావు షేక్ అన్వర్. మేరీగ సాయి. తదితరులు పాల్గొని ఎమ్మార్వో ఆఫీస్ నందు వినతిపత్రం అందించడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం18అక్టోబర్2025

# ఈ నెల 18 న రాష్ట్ర వ్యాప్తంగా బిసి బంద్



జగిత్యాల జిల్లా అక్టోబర్ 17 ప్రజా గొంతుక న్యూస్ రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ఈనెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్త బిసి బందుకు మద్దతు ఇవ్వాలని కోరుతూ మండల కేంద్రంలోని బిసియేతర కుల సంఘాల అధ్యక్షులు, నాయకుల ను కలిసి బందుకు,రిజర్వేషన్ల సాధనకు మద్దతు తెలిపాలని బిసి నాయకులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రజాసంఘాల జె ఎ సి జిల్లా అధ్యక్షులు బోనగిరి బి సి సంక్షేమ శాఖ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు. పుప్పాల మహిపాల్.మల్లారెడ్డి. మాజీ సర్పంచ్ కచ్చు కొమురయ్య. మాజీ వార్డ్ మెంబర్. దేవరకొండ శ్యామ్ సుందర్.గుండా గంగాధర్ చౌటపెల్లి తిరుపతి. బి సి నాయకుడు. తడూరి సత్య నారాయణ. ఎల్ల రాజు. పెంచల స్వామి. గంగన్న

# బీసీల చిరకాల కోరిక 42 శాతం రిజర్వేషన్ కోసం బందు పర్ జస్టిస్ కు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు..



మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం బీసీ బిడ్డల చిరకాల కోరిక అయినటువంటి విద్య ఉద్యోగాలతో పాటు రాజకీయ పదవుల్లో కూడా 42 శాతం రిజర్వేషన్లు కావాలని ఏదైతే పోరాటం చేస్తున్నారో ఆ పోరాటం సాధన కొరకు బీసీ బిడ్డల జేఏసీ 18 వ తారీఖున తలపెట్టిన బంద్ ఫర్ జస్టిస్ కు బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన పూర్తి సహకారం ఉంటుందని, పెద్దపల్లి బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ రేపు బీసీ సంఘాలు తల పెట్టిన బంద్ ఫర్ జస్టిస్ లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొని బందు విజయవంతం చేయడంలో పాత్ర వహిస్తారని తెలిపారు. ఈ బంద్ సందర్భంగా నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరు కూడా అనగా వ్యాపార వాణిజ్య వర్గాలు, పాఠశాలలు, కళాశాలలు, దుకాణ సముదాయాలు అన్నీ కూడా బీసీ బిడ్డలు తలపెట్టిన బందుకు మద్దతు తెలుపుతూ బందులో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. బి ఆర్ ఎస్ పార్టీ వైపు నుండి బీసీ బిడ్డల అభ్యున్నతి ధ్యేయంగా వారు తలపెట్టిన బందుకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ, అదేవిధంగా ఈ కాంగ్రెస్ పార్టీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ బిడ్డలను మభ్యపెడుతూ వారిని మోసం చేస్తూ 42 శాతం రిజర్వేషన్ రాజ్యాంగబద్ధంగా సాధించాల్సింది పోయి కేవలం జీవోలు ఇచ్చి మభ్యపెడుతూ ప్రజలను మాయలో ఉంచేటట్టు చేస్తున్నారన్నారు. ఇటువంటి తప్పుడు ఆలోచనలతో టి ఎంతో కాలం బీసీ బిడ్డలను మోసం చేయలేరని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నిజంగా బీసీ బిడ్డలపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమ ఉన్నట్లయితే, బీసీల అభ్యున్నతికి, బీసీల జీవితాలలో వెలుగులు నింపేందుకు అవసరమైన బీసీ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టే విషయంలో, రాజ్యాంగబద్ధంగా బీసీ బిల్లు సాధించే విషయంలో తమ కర్తవ్యం కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు పూర్తి చేయాలని పేర్కొన్నారు. అప్పుడే బీసీ బిడ్డలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందన్నారు. బీసీ బిల్లు సాధించే విషయంలో చేయాల్సిన ప్రకారంగా చేయకుండా కాంగ్రెస్ పార్టీ బీసీలను మభ్యపెట్టి, కాలం వెళ్లదీసే ఆలోచన చేస్తున్నందున దానిని తీవ్రంగా ఖండిస్తూ, రేపటి బందు ఫర్ జస్టిస్ కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో %దీ=ా% పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, %దీ=ా% నాయకులు సయ్యద్ ముబీన్ఉద్దీన్, పెంచాల శ్రీధర్, ముఖిమ్, బొడ్డుపల్లి రమేష్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సునీతా రెడ్డి..

ప్రజాగొంతుక//నర్సాపూర్//అక్టోబర్17//నర్సాపూర్ పట్టణ సమీపంలోని నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాత్మక కార్యక్రమం ఉన్నందున శుక్రవారం స్తానిక ఎమ్మెల్యే సునీతా రెడ్డి దేవాలయ మూల విరాట్ మండపం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోవు రోజుల్లో ఈ దేవాలయం మెదక్ జిల్లాలో నే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్,వెల్దుర్తి జడ్పీ టి సి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కోసం శంషాబాద్‌లో నిరసన కార్యక్రమం

జీవో నం.9 అమలు చేయాలంటూ బీసీ హక్కుల సాధన సమితి ధర్నా ప్రజా గొంతుక శంషాబాద్, అక్టోబర్ 15 బీసీ హక్కుల సాధన సమితి, రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జీవో నంబర్ 9ను వెంటనే అమలు చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య నేతృత్వంలో శంషాబాద్ పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ, తెలంగాణలో బీసీలు మొత్తం 62% ఉన్నప్పటికీ, స్థానిక ఎన్నికల్లో బీసీలకూ తగిన రిజర్వేషన్లు ఇవ్వడం ఆలస్యం కావడం సమాజంలో అసమానత్వానికి దారితీస్తోందని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 18వ తేదీన పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ప్రభు మాట్లాడుతూ %–% "బీసీల హక్కులను సరిగా ఇవ్వడం అవసరం. ప్రభుత్వం ఈ అంశాన్ని సమర్థవంతంగా పరిష్కరించాలి. జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు వలన బీసీలకు న్యాయం జరిగే మార్గం తెరుచుకోవాలి,అని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులు,రాష్ట్ర సమితి సభ్యులు: కే. రామస్వామి, బుద్ధుల జంగయ్య,రైతు సంఘం రాష్ట్ర నాయకులు ప్రభు లింగం,సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు: రచ మల్ల, యాదగిరి, ఎం. ఏ. రియాజ్, నీలమ్మ సిపిఐ మండల కార్యదర్శులు: నర్రగిరి, ఆనంద్ గౌడ్, నీలమ్మ రమావత్, సక్రు నాయక్, కమలమ్మ, యాదమ్మ, మంజుల మండల కార్యదర్శులు: చేవెల్ల సత్తిరెడ్డి,గండిపేట్,మల్లేష్,ఇబ్రహీంపట్నం సురేష్, శంకర్పల్లి సుధీర్,బీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు: అన్నెపు ప్రభు, డి జంగయ్య, కే రాములు, బి చంద్రయ్య, ఆనంద్ టి, శంకరయ్య, నరేంద్ర,ప్రాంతీయ నాయకులు, కార్యకర్తలు బీసీలకు తగిన రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్‌ను ప్రభుత్వానికి స్పష్టం చేశారు.






# చింతల ప్రసన్నకు,విక్రాంత్ కు

అభినందనలు తెలియజేసిన గ్రామ పెద్దలు ...తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక అక్టోబర్ 17 తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన తరిగొప్పుల నివాసి చింతల కుమార్ ప్రేమలతల చిన్న కుమార్తె ప్రసన్న అటు పాఠశాలలో పాఠశాలలో చదువు కొనసాగిస్తూనే యువ బ్లాక్ బెల్టు 2 డాన్ యా టెల్లి విక్రాంత్ ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ తీసుకొని స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ములుగు జిల్లా లో జరిగిన 52కేజీ కరాటే కుమితే లో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రానికి సెలెక్ట్ కావడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు, ఈ సందర్భంగా ప్రసన్న కు అభినందనలు తెలియజేసారు. రానున్న రోజుల్లో యాటెల్లి విక్రాంత్ ఆధ్వర్యంలో ఎక్కవ మంది బాలికలు రానించాలి కోరారు








# సిపిఎం నాయకుల అరెస్టుతో బీసీ రిజర్వేషన్లను అడ్డుకోలేరు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు "ఆలేటి యాదగిరి"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:17:: మద్దూరు న్యూస్:: కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అమలుపై అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా సి.పి.ఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాజ్ భవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజ్ భవన్ ముట్టడికి బయలుదేరుతున్న సి.పి.ఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, సిపిఎం మండల కార్యదర్శి ఎండి షఫీ, సిపిఎం మండల నాయకులు పిట్టల నరేష్, నారదాసు కనకయ్య, వేల్పుల విజయ్ కుమార్, లను శుక్రవారం మద్దూరు పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా ఆలేటి యాదగిరి మాట్లాడుతు. బీసీ రిజర్వేషన్ల అమలుపై కేంద్ర ప్రభుత్వం రెండు నాలుకల ధోరణి అవలంబిస్తుందని వారు మండిపడ్డారు. బిజెపి పార్టీ రాష్ట్రంలో ఒక పాట కేంద్రంలో ఒక పాట పాడుతు బీసీ ప్రజలను మోసం చేస్తున్నారని, ఇలా తప్పుడు ఆలోచనలతో ఎంతో కాలం బీసీ బిడ్డలను మోసం చేయలేరని అన్నారు. నేడు బంద్ సందర్భంగా నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరు కూడా, వ్యాపార వాణిజ్య వర్గాలు, పాఠశాలలు, కళాశాలలు, దుకాణ సముదాయాలు, బీసీ బిడ్డలందరు, తలపెట్టిన బందుకు మద్దతు తెలుపుతూ బందులో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఎంత మంది ఆడుకున్న ఏ వ్యవస్థ ఆపిన బీసీ రిజర్వేషన్లు కేంద్రం మెడలు వంచైన రిజర్వేషన్లు సాధిస్తామని వారు తెలియజేశారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ప్రజా గొంతుక అక్టోబర్ 17 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి ములకలపల్లి:బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు లో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ములకలపల్లి మండల కేంద్రము లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ముదిగొండ రాంబాబు మాట్లాడుతూ..తెలంగాణ అసెంబ్లీలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ను ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపిన బిల్లును కేంద్ర ప్రభుత్వం పెండింగ్ లో పెట్టి బిజెపి ప్రభుత్వం తెలంగాణ బిసిలకు అన్యాయం చేస్తుందని చెప్పారు.అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకుండా కోర్టు ల చుట్టూ తిప్పడం సరైనది కాదని అన్నారు.రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిసి బిల్లు ను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమోద ముద్ర వెయ్యాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగం లోని 9 వ షెడ్యూల్లో చేర్చి వెంటనే బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.బిసిలకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేంత వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బిసిలను సమీకరించి దశలవారీ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వూకంటి రవికుమార్,నిమ్మల మధు,గోపగాని లక్ష్మీనరసయ్య,బైరు ప్రసాద్,చేడే పద్మ,సోయం కృష్ణ,మంచాల సారయ్య,శనగాని వినోద్,కంపసాటి వెంకటేశ్వర్లు,అంజమ్మ,మస్తాన్,మోడె రాంబాబు,గడ్డం రాజు,బిబినేని గడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ బాధితులకు అండగా ఉంటాం

జాన్ వెస్లీ సిపీఐఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చౌటుప్పల్: ( ప్రజా గొంతుక న్యూస్) త్రిభుల్ ఆర్ బాధిత రైతులు జాల వెంకటేష్ యాదవ్, నాగవల్లి దశరథ గౌడ్ లు సిపిఐమ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ని, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ని హైదరాబాద్ సిపిఐమ్ పార్టీ కార్యాలయంలో కల్సి జూబ్లీహిల్స్ లో జరిగే ఉప ఎన్నికలలో నామినేషన్ వేసే త్రిబుల్ ఆర్ బాధిత రైతులను బలపరచి బాధిత రైతుల సమస్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ,దేశవ్యాప్తంగా తెలిసే విధంగా చేయాలని,రాష్ట్రంలోని అన్ని పార్టీలు బిఆర్ఎస్,బీజేపీ వామ పక్షాలు సీపీయం,సిపీఐ మరియు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి త్రిబుల్ ఆర్ రైతులకు అండగా ఉంటామని ఎవరికి వారుగా బాధిత రైతులకు చెప్తున్నారనీకానీ అన్ని పార్టీల అఖిల పక్షంగా ఏర్పడి సీఎం రేవంత్ రెడ్డి ని మరియు కేంద్ర మంత్రి నితిన్ ఘడ్కారీ ని కలిసి బాధితులకు భూమికి భూమి ఇస్తారా లేదా బహిరంగ మార్కెట్ మీద 3 రెట్లు నష్టపరిహారంలి ఇచ్చే విధంగా అఖిల పక్షం మద్దతుతో బాధిత రైతులకు న్యాయం జరిగే విధంగా చేయాలని కోరారు. తదుపరి జాన్ వెస్లీ సానుకూలంగా స్పందిస్తూ 18.10.25 న పార్టీ మీటింగ్లో చర్చించి కార్యచరణ చేస్తామని హామీ ఇచ్చారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## మర్రిగూడ మండల కేంద్రంలో42% రిజర్వేషన్ బంద్ మద్దతు.



సల్వోజ్ రామలింగ చారి. (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు ఈనెల 18న (శనివారం) తెలంగాణ బీసీ బందు కు పార్టీలకు అతీతంగా బడుగు బలహీన కుల సంఘలు సామాజిక వర్గాలు మద్దతుతెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే బీసీ రిజర్వేషన్ పై హైకోర్టు నాలుగు వారాలపాటు వాయిదా వేయడం ఎంతో విచారకరం. ఇట్టి విషయంలో బిసిలకు ఎంతో బాధకరమైనా విషయం ఎందుకంటే ఎన్నో సంవత్సరాలుగా బీసీ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతూనే ఉంది 42 %శాతం బీసీ రిజర్వేషన్ ఎంతో ఉపయోగపడుతుందని ఆశించాం కానీ ఈ రాజకీయ పార్టీలు అడ్డు తగిలి అట్టి విషయాన్ని వెనక్కి లాగుతున్నారు దయచేసి ఇట్టి విషయంలో బీసీ అందరం ఏకం కావాల్సిన అవసరం ఎంతో ఉంది అన్ని పార్టీల సంబంధించిన బీసీలు ఏకం కావలసిన ఆవశ్యకత ఎంతో ఉంది పార్టీలకతీతంగా, వర్గాలకు అతీతంగా, సంఘాలకు అతీతంగా మనమందరం ఏకమవుదాం. రాజ్యాధికార దిశలో మన అడుగులను వేద్దాం. ఏ పార్టీ వారైనా పార్టీలకతీతంగా ఈ యొక్క బీసీ రిజర్వేషన్ కి మద్దతు ఇస్తేనే వారి యొక్క మనుగడ సాగుతుంది. బీసీ రిజర్వేషన్ కై పోరాడుదాం. మనకు కావాల్సిన రిజర్వేషన్ ఫలాలను పొందుదాం.రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంద్ ప్రకటించిన తెలంగాణ బీసీ సంఘం నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఆర్ కృష్ణయ్యకు, మందకృష్ణ మాదిగ అన్నకు విశారదన్ ,మహారాజ్ మద్దతుగా మర్రిగూడ మండలం మర్రిగూడ , వట్టిపల్లి చౌరస్తాలో బందు చేయడం జరుగుతుంది. కాబట్టి మర్రిగూడ కేంద్రంలో బందును విజయవంతం చేయాలని మునుగోడు నియోజకవర్గ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఉపాధ్యక్షులు సల్వోజు రామలింగాచారి కోరారు.

## ధర్నా రాస్తారోకో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 17:మెదక్ జిల్లా.శివంపేట మండల భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు నమస్కారం స్థానిక సంస్థలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేపు ఉదయం 9 గంటలకు శివంపేట మండల కేంద్రంలో ధర్నా రాస్తారోకో కార్యక్రమం ఉంటుంది దయచేసి మండలంలోని బీసీ నాయకులు కార్యకర్తలు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్ తెలిపారు.

## శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయ

### మహోత్సవానికి హాజరైన మంత్రి అడ్లూరి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 17 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయ నవగ్రహ, ధ్వజ స్తంభ యంత్ర ప్రతిష్ఠ, కలశ స్థాపన, శ్రీ సీతారామచంద్ర స్వామి ఉత్సవమూర్తి, కలశ స్థాపన, ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా ధ్వజ స్తంభ నిర్మాణ కార్యక్రమానికి 10,016/రూపాయలు విరాళంగా అందజేసి తదుపరి దొంగ మల్లన్న ఆలయంలో మొక్కలు చెల్లించుకున్న తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ రెవెల్ల సత్యనారాయణ గౌడ్ కసారపు అరవింద్ గౌడ్ కొలగాని మల్లయ్యా సట్ట ఎల్లయ్యా లక్ష్మణ్ తుల్ల అజయ్ నేరెళ్ల మహేష్ శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# చందానగర్ లో బిసి జేఏసీ ఆందోళన

రిజర్వేషన్ల వ్యతిరేకుల సద్బుద్ధి ప్రసాదించాలని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కు వినతి నేడు తలపెట్టిన 'బంద్ ఫర్ జస్టిస్' ను విజయవంతం చేయాలని సబ్బండ వర్గాలకు బిసి జేఏసీ విజ్ఞప్తి.. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 17 (ప్రజాగొంతుక) : తెలంగాణలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బిసి జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శేరిలింగంపల్లి బిసి జెఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం చందానగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్న వ్యతిరేక శక్తులకు సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రాన్ని జేఏసీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి తెలంగాణ జేఏసీ మాజీ చైర్మన్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ కో చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, తెలంగాణ బిసి కుల సంఘాల జేఏసీ కన్వీనర్ ఉప్పరి శేఖర్ సగర, జేఏసీ నాయకులు తుడి ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ లు మాట్లాడుతూ దేశంలో స్వతంత్రం వచ్చిన నాటినుంచి నేటి వరకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేవలం బిసి లకు మాత్రమే లేవని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతనే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. 18 వ తేదీన బంద్ ఫర్ జస్టిస్ పేరుతో తలపెట్టిన తెలంగాణ బంద్ ను సంపూర్ణంగా విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కె సాయన్న ముదిరాజ్, జేఏసీ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్, సగర సంఘం రాష్ట్ర సలహాదారులు కెపి రామ్ సగర, బిసి యువజన సంఘం అధ్యక్షుడు కుమార్ యాదవ్, జేఏసీ నాయకులు రవీందర్ గౌడ్, చెన్నం రాజు ముదిరాజ్, అడ్వకేట్ రమేష్ బీసీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## నర్మెట మండల కేంద్రంలో నూతన చార్జింగ్ బైక్ షోరూం ప్రారంభం..

నర్మెట: మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా బోయిని భాస్కర్ చార్జింగ్ బైక్ షోరూం ను జనగామ జిల్లా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గంగం నర్సింహా రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నర్మెట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, ఏఎంసి డైరెక్టర్ దారావత్ లక్ష్మి, నర్మెట్ట టౌన్ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్ ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంగం నర్సింహా రెడ్డి మాట్లాడుతూ "పర్యావరణహిత వాహనాల వినియోగం పెరగడం సమాజానికి మేలుకలిగించే పరిణామం. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి చార్జింగ్ బైక్ సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రశంసనీయం" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో పండ్ల బాల నర్సయ్య, సుధాకర్ రెడ్డి, గోల్కొండ శివకుమార్, భూక్య పవన్, గోలకొండ స్వామి, జంగోని కరుణాకర్, కంతి నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి' పై కక్షసాధింపు చర్యలు వెంటనే ఆపాలి.

– ముక్తకంఠంతో ఖండించిన జర్నలిస్ట్ సంఘాల నేతలు – అక్రమ కేసులను ఖండిస్తూ జర్నలిస్ట్ ల ర్యాలీ, నిరసన ఫోటోనల్గొండ జిల్లా ప్రతినిధి: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:17




నల్లగొండ టూటౌన్ ఏపీలో చంద్రబాబు ప్రభుత్వ అవినీతి అక్రమాలను వెలికితీస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న 'సాక్షి' మీడియాపై దాడులు. కక్షసాధింపు చర్యలు వెంటనే ఆపాలని జర్నలిస్ట్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్లో జర్నలిస్టు ఏపీ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పిస్తూ నిరసన, ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం నిజాలను నిర్భయంగా రాసే సాక్షి మీడియాపై. జర్నలిస్టుపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేసులు ఎత్తివేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. టీయూడబ్ల్యూజే (143) జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిజాలు రాసే సాక్షి మీడియాను అణగదొక్కాలని చూస్తూ అక్రమ కేసులు పెడుతే సహించబోమన్నారు. అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, లేకుంటే అన్ని జర్నలిస్ట్ సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యెరెడ్ల చంద్రశేఖర్రెడ్డి, వంగాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏపీలో కూటమి ప్రభుత్వం. మీడియా స్వేచ్ఛను హరించే విధంగా, నచ్చని మీడియా పై అక్రమ కేసులు పెడుతుందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం నకిలీ మద్యం కేసులో నిజాలను వెలికితీయకుండా సాక్షి మీడియా పై కేసులు పెడితే జర్నలిస్ట్ సమాజం ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాక్షి బ్యూరో ఇంచార్జి చింతకింది గణేష్, సాక్షి టీవీ ప్రతినిధి పాశం అశోక్ రెడ్డి, నమస్తే తెలంగాణ బ్యూరో ఇంచార్జి మర్రి మహేందర్రెడ్డి, సీనియర్ జర్నలిస్టు అశ్వాక్, మీసాల శ్రీనివాస్, మనం స్టాఫర్ సయ్యద్. జీ తెలుగు ప్రతినిధి సల్వాది జానయ్య, జర్నలిస్టు లింగయ్యగౌడ్, కృష్ణ. దశరథ, రాంప్రసాద్, ఐబీసీ గిరి, మధు, వినోద్, సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్. కెమెరామెన్ బత్తుల శ్రీనివాస్ గౌడ్, ఫోటో జర్నలిస్టు కంది శ్రీనివాసప్రసాద్, ఆకాశ్, వెంకన్న, ఏడీవీటీ సిబ్బంది వెంకట్రెడ్డి, జానకిరాములు, తదితరులు పాల్గొన్నారు.




## ఎల్ఓసి ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

చౌటుప్పల్ (ప్రజా గొంతుక న్యూస్) చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి చెక్కు రెండు లక్షల 50 వేల రూపాయలు చెక్క లక్ష్మమ్మ భర్త రామచంద్రం కు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బక్క కిషన్ ప్రధాన కార్యదర్శి తీగుళ్ల బాలరాజు సర్పంచులు బక్క శ్రీనాథ్ , తీగుల పెంటయ్య, ఉపసర్పంచ్ తీగల చంద్రయ్య , దేప అంజిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్, వార్డు సభ్యులు చెక్క యాదయ్య, గడ్డం సత్తయ్య, పార్టీ సీనియర్ నాయకులు డొప్ప అంజయ్య, చెక్క రాజు, తీగుళ్ల ఇస్తారి, డొప్ప బిక్షపతి,నత్తి శంకరయ్య, చీమ కండ్ల,మహేష్ మరియు చెక్క పాపయ్య, చింతల పాపయ్య తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం18అక్టోబర్2025




## ప్రోత్సహించే దిశగా యువత అద్భుతమైన ఆలోచనలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో రాష్ట్ర యువతలో నైపుణ్యం, సృజనాత్మకత మరియు ఔత్సాహిక పారిశ్రామికతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన "టాస్క్ %ఱ%4టై (ఇన్నోవాషన్ ఫర్ తెలంగాణ యూత్) 2.0 ఫిజికల్ ఐడియాథాన్" పెద్దపల్లి జిల్లాలో ఘనంగా జరిగింది. పెద్దపల్లి టాస్క్ రీజినల్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమం "ఒకేల్ ఫర్ లోకల్" థీమ్‌పై సాగింది. స్థానిక సమస్యలకు సరికొత్త పరిష్కారాలు, వ్యాపార నమూనాలను ప్రతిపాదించేలా విద్యార్థులు తమ ఆలోచనలను సమర్పించారు. జిల్లాలోని ట్రినిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, జేఎన్టీయూ మంథని, మదర్ తెరిసా ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు, ఆర్%డ%డి కోఆర్డినేటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 210 మంది విద్యార్థులు 45 వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా టాస్క్ %ఱ%4టై ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరఖ్య మాట్లాడుతూ, "స్థానిక ప్రతిభను గుర్తించి సరైన మార్గదర్శకత్వం అందించడం ద్వారా యువతను స్టార్టప్ రంగంలో ముందుకు తీసుకువెళ్ళడం టాస్క్ లక్ష్యం" అని తెలిపారు. టాస్క్ జిల్లా మేనేజర్ శ్రీ గంగాప్రసాద్ ఐలినేని మాట్లాడుతూ, "పెద్దపల్లి యువత ఐటీ, స్టార్టప్ రంగాల్లో అద్భుతమైన ఆసక్తి చూపుతున్నారు. వారికి అవసరమైన శిక్షణ, వేదిక అందించడానికి టాస్క్ ఎల్లప్పుడూ ముందుంటుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ కౌశల్య, శ్రీ అర్జున్ కుమార్, సంకీర్త్ సీరం హెడ్ హెల్త్ హై ఫౌండేషన్ అధికారులు, యూనిటీ ఇంజనీరింగ్ కాలేజీ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఆర్అండ్‌డీ కోఆర్డినేటర్ అశోక్ ప్రభాకర్ పాషా, చొప్పరి వంశీ, కాలేజీల టీపీవో లు పాల్గొన్నారు.

# 18న బీసీబంద్కు వ్యాపార,వాణిజ్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గుంతక న్యూస్ శుక్రవారం అక్టోబర్/17.మొండి కుంట గ్రామములోవిద్యా సంస్థలు పుర ప్రముఖులు సహకరించాలని విజ్ఞప్తి. బీసీ లకు42శాతంరిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ తో బీసీ సంఘాలు 18 రాష్ట్ర బంద్ పిలుపుకు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని, బంద్ కు మండల వ్యాపార వాణిజ్య విద్యా సంస్థలు,అన్ని వర్గాల ప్రజలు సహకరించి బంద్ లోపాల్గొనాలని, వారికి మద్దతు ఇవ్వాలని సిపిఐ, కాంగ్రెస్, టీజేఏసీ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు అశ్వాపురం మండలం, మొండికుంట రాష్ట్రంలోఅత్యధిక జనాభా కలిగిన బీసీ లు . రిజర్వేషన్ లేక పోవటం సామాజిక%శీ%గా ,రాజకీయం , ఆర్థికం గా కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని, రిజర్వేషన్ అమలు జరిగితే అన్ని కులాలకు సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని విద్య వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో సమాన అవకాశాలు కలుగుతాయని దురుద్దేశంతో కొందరు దీనిని కోర్టులకు వెళ్లి రాజకీయం చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని దేశానికి స్వాతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినా ఇప్పటికైనా బీసీలకు 62 శాతం రిజర్వేషన్ అమలు జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు ముందు సాగాలని దీని కోసం రేపు 18వ తేదీన జరుగు రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు అశ్వాపురం మండల మొండికుంట గ్రామం వ్యాపార వాణిజ్య పుర ప్రముఖులు విద్యాసంస్థల యాజమాన్యాలు అందరు సహకరించి అందులో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొండబత్తుల ఉపేందర్ టీజేఏసీ నాయకుడు సురకంటి ప్రభాకర్ రెడ్డి బీసీ సంగాల నాయకులు చెన్నూరి అంతయ్య అవుల వెంకట్రములు సీపీఐ నాయకులు కమటం వెంకటేశ్వరావు వేర్పుల మల్లిఖార్జున్ దంతాల జగదీష్ దండి నాగేశ్వరావు కామటం విరన్న తదితరులు పాల్గొన్నారు



## బీసీ రాష్ట్ర బంద్‌కి వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మద్దతు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ విజ్ఞప్తిచివ్వెంల, అక్టోబర్ 17 (ప్రజా గొంతుక) బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జీవో నంబర్ 9 అమలు నిలిపివేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు ఇచ్చిన అక్టోబర్ 18 రాష్ట్ర బంద్ పిలుపుకి భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రాష్ట్ర సమితి అధ్యక్షుడు గిద్దె రాజేష్ శుక్రవారం చివ్వెంల మండలం గుంపుల గ్రామంలో మాట్లాడుతూ బీసీ వర్గాలకు సామాజిక, రాజకీయ న్యాయం జరగాల్సిన సమయం వచ్చింది. రాజ్యాంగ నిర్మాతలు 1952లో రిజర్వేషన్ల ద్వారా వెనుకబడిన వర్గాలకు ఉపశమనం కల్పించారు. అయితే ఇప్పటికీ సామాజిక, ఆర్థిక అసమానతలు పూర్తిగా తొలగిపోలేదు, అన్నారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల్లో మరింత వెనుకబడిన వర్గాలకు సరైన ప్రతినిధ్యం రావాలంటే జనాభా ప్రాతిపదికన వర్గీకరణ జరగాలి. రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో న్యాయమైన వాటా రావడం అవసరం. ఈ దిశగా బీసీ సంఘాలు చేస్తున్న 42 శాతం రిజర్వేషన్ ఉద్యమానికి మా సంఘం పూర్తిస్థాయి మద్దతు ఇస్తోంది. అని గిద్దె రాజేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, మామిడి శివ, శివరాత్రి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు. సామాజిక న్యాయం సాధించడమే మా ధ్యేయం %-% బీసీ ఉద్యమం విజయవంతం కావాలి" అని గిద్దె రాజేష్ పిలుపునిచ్చారు.






## .జగిత్యాలలో కాంగ్రెస్ డీసీసీ అధ్యక్ష నియామకంపై సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశం

జగిత్యాల జిల్లా అక్టోబర్ 17 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజ్ ఆదేశాల మేరకు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచనల ప్రకారం, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ డీసీసీ అధ్యక్ష నియామక ప్రక్రియలో భాగంగా శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని ఏబీ గార్డెన్స్‌లో "సంఘటన్ సృజన్ అభియాన్" పేరుతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని పార్టీ బలోపేతానికి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల ప్రకారం ప్రతి కార్యకర్తకు గుర్తింపు దక్కేలా, సమిష్టిగా పార్టీని మరింత బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణ దిశగా పార్టీ హైకమాండ్ తీసుకుంటున్న చర్యలకు తాము కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు జై కుమార్, పీసీసీ పరిశీలకులు ఫక్రుద్దీన్ రాయ్, కేతురి వెంకటేష్, బాసిత్ పాల్గొని డీసీసీ అధ్యక్ష నియామక ప్రక్రియపై స్థానిక నాయకులతో చర్చలు జరిపారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ ప్రతినిధులు, యువజన, మహిళా, రైతు, మైనారిటీ విభాగాల నేతలు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు.

## మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేక మల్లేశం

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:17:: మద్దూరు న్యూస్:: రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నేడు జరగబోయే బంద్‌కు చేర్యాల, దూల్మిట్ట, కొమురవెల్లి, మద్దూర్ మండలాల కాంగ్రెస్ కమిటీ సంపూర్ణ మద్దతు అందిస్తుందని, మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేక మల్లేశం అన్నారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతు, 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని పేర్కొన్నారు. బీసీ సమాజం హక్కుల కోసం, సామాజిక న్యాయం సాధన కోసం చేస్తున్న ఈ బంద్ చారిత్రాత్మక పోరాటమని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకట్ట వేస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కొందరికి ప్రజల హక్కులను అడ్డుకోవడం, సామాజిక న్యాయాన్ని నిరాకరించడం వారి అలవాటు. అందుకే ఈ బంద్ కేవలం బీసీల కోసం మాత్రమే కాదు న్యాయం, సమానత్వం కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాల్సిన రోజు అని అన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ బంద్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మేక మల్లేశం పిలుపునిచ్చారు.



## 42% రిజర్వేషన్ బందుకు మద్దతు.

మునుగోడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య. (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మునుగోడు ,మర్రిగూడ): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన జీవో నెంబర్ 9 నీ హైకోర్టు కొట్టి వేసినందుకు నిర సనగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ బందును విజయవంతం చేయాలని మునుగోడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య పిలుపునిచ్చారు. ఈనెల 18న ,తెలంగాణలో జరగబోయే బీసీ బందు పిలుపు మేరకు అన్ని మండలాల్లో తెలుగుదేశం పార్టీ నిరసన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. వారు మాట్లాడుతూ తెలంగాణలో సుమారు 62% బీసీలు ఉన్నారన్నది నగ్నసత్యం అయినా 42% రిజర్వేషన్ అమలు చేయాలని అన్ని పార్టీల నాయకులు కుల సంఘాలు 18 తారీఖున రాష్ట్రవ్యాప్తంగా బందును విజయవంతం చేయాలని కోరారు.






## స్వయంకృషే యువతకు శ్రీరామరక్ష దశరథ్ నాయక్.

కడ్తాల్‌లో యువతకు ప్రేరణగా మారిన స్వయంకృషి ప్రజా గొంతుక.కడ్తాల్ మాజీ జెడ్పీటిసి, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ ం "యువత స్వయంకృషితో ఎదిగితేనే దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. కృషి, క్రమశిక్షణే విజయానికి మార్గం" అని తెలిపారు. శుక్రవారం కడ్తాల్ మండలం గనుగుమర్ల తండ గ్రామపంచాయతీకి చెందిన విస్లావత్ సురేష్ స్థాపించిన నూతన టెంట్ హౌస్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించిన సురేష్ దంపతులను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్, నాయకులు పాండు నాయక్, శీను నాయక్, భీమన్ నాయక్, శంకర్ నాయక్, రాజు నాయక్, మదన్ లాల్, అర్జున్, సేవ్య, సక్రు, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి ఎమ్మార్వో కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల జిల్లా అక్టోబర్ 17 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మరియు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు అనంతరం పలు రికార్డులను పరిశీలించిన జిల్లా కలెక్టర్. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పునఃనిర్మాణం పనులకు సంబంధించిన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ధర్మపురి మండలం ఎమ్మార్వో శ్రీనివాస్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి



ఎస్ఎఫ్ఐహనుమకొండ జిల్లా కార్యదర్శి, మంద శ్రీకాంత్ ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల (అక్టోబర్ 17) :హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని జూనియర్ కళాశాలలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రియంబర్స్ మెంట్ ను విడుదల చేయకుండా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసిందని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం విద్యార్థులతో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరల నుండి రాష్ట్ర వ్యాప్తంగా 8వేల కోట్లు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే అక్కడ యజమాన్యాలు స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్స్ ప్రభుత్వం ఇంకా విడుదల చేయలేదని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతుంది అన్నారు గత నెల రోజుల క్రితం రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి 1200 ,కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి అన్నారు లేదంటే రాబోయే రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్, రేణుకుట్ల పవన్ కుమార్, రాహుల్ సాయికుమార్, మేఘన, భవాని ,అనూష, ప్రవళిక ,రాధిక ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత.



నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ సిరి పంగి శ్రీనివాస్.(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ మంత్రులతో చర్చించి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇద్దరు పిల్లల నిబంధన తొలగించింది .జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ వార్డ్ మెంబర్స్ కు పోటికి అర్హత కల్పించినందుకు నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, క్యాబినెట్ మంత్రులకు ఎస్సీ సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# బీసీ బంద్ విజయవంతం చేయాలి బిజెపి మండల అధ్యక్షుడు

జగిత్యాల జిల్లా అక్టోబర్ 17 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు రేపు జరుగుతున్న బిసి బంద్ కు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పూర్తిగా సంపూర్ణ మద్దతు ప్రకటించింది కాబట్టి మన గొల్లపల్లి మండల నాయకులు కార్యకర్తలు అందరూ ఇట్టి బందు లో పాల్గొని విజయవంతం చేయాలని గొల్లపల్లి మండల బి జే పి అధ్యక్షులు చేవులమద్ది శేఖర్ తెలిపారు






# ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ అర్చకుడిపై అనుచిత వ్యాఖ్యలు అర్చక సంఘం ఆగ్రహం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ అర్చకుడిపై చైర్మన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై అర్చక సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆలయ ఈవో బి. సదయ్యకు వినతిపత్రం సమర్పించారు.అర్చక సంఘం అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ, నూతనంగా వచ్చిన చైర్మన్ అర్చకుడిపై అసభ్య పదజాలంతో దూషించడం సరికాదని అన్నారు. ఇలాంటి వ్యవహారం అర్చకుల మనోభావాలను దెబ్బతీస్తుందని, ఆలయాల్లో ప్రశాంత వాతావరణం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.గత 20 ఏళ్లుగా ఉదయం 9.30 గంటలకు జరుగుతున్న నిత్య కళ్యాణాన్ని 11 గంటలకు మార్చాలని చైర్మన్ పట్టుబడడం ఆగమ శాస్త్రానికి విరుద్ధమని తెలిపారు. దీనిపై అర్చకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో చైర్మన్ కోపంతో అసభ్య పదజాలం వాడారని, “నువ్వు ఏం చేయలేవు, వేరే అర్చకుడిని తీసుకువస్తా” అంటూ బెదిరించారని తెలిపారు.ఇలాంటి వ్యవహారం అర్చకుల గౌరవాన్ని దెబ్బతీస్తుందని, చైర్మన్‌లకు అర్చకుల పనుల్లో జోక్యం చేసుకునే హక్కు లేదని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధి కోసం మాత్రమే చైర్మన్ పనిచేయాలని సూచించారు.ఈ విషయం పై స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లి, దేవాదాయ కమిషన్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తణుకు రత్నాకర్, పవన్ కుమార్, వీరభద్రయ్య, పంచాక్షరి, భవాని ప్రసాద్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి.

దళారులను నమ్మి మోసపోవద్దు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నాల్ల నాగుల శ్వేత వెంకట్ చారి (ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:17:: మద్దూరు న్యూస్:: ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని, రైతులు కష్టపడి పండించిన పంటను దళారుల చేతుల్లో పెట్టి మోసపోవద్దని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నాల్ల నాగుల శ్వేత వెంకట్ చారి అన్నారు. మండలంలోని లింగాపుర్ గ్రామంలో శుక్రవారం వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ నాల్లనాగుల శ్వేత వెంకట్ చారి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్వేత వెంకట్ చారి మాట్లాడుతు, రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ.2,389, సాధారణ రకానికి చెందిన వడ్లకు రూ.2,369 చెల్లిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం సన్న రకం వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామన్నారు. ధాన్యంను దళారులకు విక్రయించి మోసపోవద్దని రైతులకు సూచించారు. ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు, రైతులు, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# నేడు జరిగే బంద్ ను జయప్రదం చేయండి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు ను కొట్టివేస్తూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును నిరసిస్తూ శనివారం దుమ్ముగూడెం మండలంలో జరిగే బంద్ ను మండలంలోని బీసీ సోదరులందరూ జయప్రదం చేయాలని దుమ్ముగూడెం మండల బీసీ ఐక్యవేదిక నాయకులు బత్తుల శోభన్ బాబు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు దుమ్ముగూడెం మండలంలోని బీసీలు అందరూ బంద్ కార్యక్రమంలో పాల్గొని బీసీల హక్కులు సాధించుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా బంద్ కు మద్దతు తెలుపుతున్న బీసీ జాబితాలోని అన్ని కుల సంఘాలకు, రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ అన్ని వ్యాపార సంఘాలు, కార్మిక సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని రాజకీయ పార్టీలు అన్ని రకాల యూనియన్లు ఈ బందుకు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

# బీసీ జేఏసీ బంద్‌కుసంపూర్ణ మద్దతు తెలంగాణ మాదిగ హక్కులదండోరా

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి/ రాజు/కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి కుమార్ మాదిగ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో 42 శాతం బీసీలకు లిరిజర్వేషన్ కావాలని ఈనెల 18న తలపెట్టిన బీసీ జేఏసీ బంద్ కు సంపూర్ణ మద్దతు భారత రాజ్యాంగంలో అణగారిన వర్గాలకు ఎవరు ఎంత జనాభా అంత వాటా కావాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు పీడిత వర్గాలకు న్యాయం జరగాలని ఇచ్చిన రాజ్యాంగ పలాలను అనుభవించకుండా. అగ్రవర్ణాల వారు అడ్డుకుంటున్నారని ఇప్పటికైనా బీసీలందరూ ఒకతాటిపై వచ్చి వారి హక్కుల సాధన కోసం 42% శాతం రిజర్వేషన్లు సాధించేవరకు సామాజిక ఉద్యమాలు చేపట్టాలని ఆ ఉద్యమ లకు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా సంపూర్ణ మద్దతిస్తుందని తెలియజేశారు



# బీసీ బంద్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు..ప్రణవ్..

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి/ రాజు శనివారం రోజున బీసీ సంఘాలు ఇచ్చిన తెలంగాణ బంద్ కు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ తరుపున మద్దతు తెలుపుతున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు ఆయన కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో బీసీ డిక్లేరేషన్ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం అమలు చేసేందుకు ప్రభుత్వం తరపున అన్ని పూర్తి చేశామని,ఈ మేరకు ప్రభుత్వం ఇంటింటి కులగణన సర్వేను పక్కగా చేశామని,అనంతరం శాసనసభలో బీసీ బిల్లులను ఆమోదించామని,లోకల్ బాడీ ఎన్నికల్లో వాటిని అమలుచేసేందుకు ప్రత్యేక జీవో కూడా విడుదల చేశామని అన్నారు.కేంద్ర ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే గవర్నర్,రాష్ట్రపతి దగ్గరికి పంపిన బీసీ బిల్లులను వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు.బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి,ప్రభుత్వానికి మాత్రమే ఉందని దానికోసం కోర్టులో కూడా బలమైన వాదనలు వినిపించామనీ అన్నారు.



# నవగ్రహ,ద్వజ స్తంభ యంత్ర ప్రతిష్ఠ,కలశ స్థాపన కార్యక్రమంలోపాల్గొన్నకటారి



జగిత్యాల జిల్లా అక్టోబర్ 17 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయ నవగ్రహ, ద్వజ స్తంభ యంత్ర ప్రతిష్ఠ, కలశ స్థాపన, శ్రీ సీతారామచంద్ర స్వామి ఉత్సవమూర్తి, కలశ స్థాపన, ప్రతిష్ఠాపన మహెూత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన తీర్థ ప్రసాదం స్వీకరించిన మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ, మాజీ సింగిల్ విండో చైర్మన్, మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా సీనియర్ నాయకులు కటారి చంద్రశేఖర్ రావు ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం18 అక్టోబర్2025



# బీసీల 42% రిజర్వేషన్ కోసం ఈ నెల 18న తలపెట్టిన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్. శుక్రవారం/17బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు.కోడి అమరేందర్ యాదవ్‌భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని ఆదేశాల మేరకు అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు %ఁ% పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు సూచలన మేరకు అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ తరుపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాము.ఈ సందర్భంగా పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ.బీసీ రిజర్వేషన్లకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చింది..తప్పులు చేసిన కాంగ్రెస్ పార్టీని కచ్చితంగా మా పార్టీ తరపున నిలదీస్తూనే ఉంటాము..బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీ సంఘాల ప్రతి ప్రయత్నాన్ని మా పార్టీ తరపున సపోర్ట్ చేస్తాము.కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము.బీసీ డిక్లరేషన్లలో ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల బడ్జెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్‌ప్లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటాము. కాంగ్రెస్ తెచ్చిన 42% రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల కోసం తీసుకువచ్చారు కానీ, విద్య, ఉపాధికి సంబంధించిన రిజర్వేషన్ల వాటా మిగిలిన అన్ని రంగాల్లో రావాల్సిన అవసరం ఉన్నది.కాంట్రాక్టుల నుంచి మొదలుకొని అన్నింటికి సంబంధించిన వాటిలో 42% వాటా రావాలి అని బీసీ సమాజం డిమాండ్ చేయాలి.కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉన్నది.బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటి పైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.విద్య, ఉపాధి వంటి 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో గనక ఇస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు లాభం జరుగుతుంది.బీసీ రిజర్వేషన్ల అంశంలో చిత్తశుద్ధి లేని శివపూజలా?

# పారిశుధ్య కార్మికులకు సిపిఆర్ పై అవగాహన..

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి / రాజ డిప్యూటీ డీఎం అండ్ హెచ్.వో డాక్టర్ చందు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం సిపిఆర్ పై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్.వో డాక్టర్ చందు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సులో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ వో చందు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉన్న అంటూ ధీమాగా ఉండకుండా వైద్యులు సూచించిన బీపీ, షుగర్ వంటి టాబ్లెట్ లు వేసుకునే వారు ప్రతి రోజు ఉపయోగించాలని, ప్రతి 15-30 రోజులకు ఒకసారి వైద్యునితో పరీక్షలకు నిర్వహించుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించబడుతాయని, విధిగా పరీక్షలు చేసుకొని, మందులు ఉపయోగించాలని వారు అన్నారు. సఫాయి కార్మికులు ప్రతి మున్సిపాలిటీకి సిపాయిగా పని చేస్తారని, ప్రతి ఒక్కరు సిపిఆర్ పై అవగాహన కల్గి ఉండాలని, అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు. కార్డియోపల్మనరీ రీసస్టిటేషన్ (సిపిఆర్) పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తుల ప్రాణాలను ఎలా కాపాడగలమో అనే విషయాన్ని గ్రహిస్తే ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించుటకు వీలు కలుగుతుందన్నారు. గుండె కొట్టుకోవడం మందగించినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్స గుండెపోటు, అకస్మాత్తుగా సంభవించే సంఘటనల వంటి అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ చేయడం చాలా ముఖ్యమైన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమం వైద్యుడు తులసీదాసు కార్మికులకు నిశితంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, పంజాల ప్రతాప్ గౌడ్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, పారిశుధ్య జవాన్లు, కార్మికులు పలువురు పాల్గొన్నారు.






# మజీద్ బండలో ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 17 (ప్రజాగొంతుక) : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే పాదయాత్ర చేపడుతున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ కేఎంఆర్ ఎస్టేట్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో నిత్యం డ్రైనేజి పొంగి పొర్లుతుందని, ఔట్ లెట్ సరిగ్గా లేక రోడ్ల పై ప్రవహిస్తుందని, డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరించాలని, సీసీ రోడ్లు వేయాలని, మంచి నీటి వ్యవస్థను మెరుగుపర్చాలని ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీ లో నెలకొన్న డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, మ్యాన్ హెూల్ నుండి మ్యాన్ హెూల్ వరకు పూడిక తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఔట్ లెట్ సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని జలమండలి అధికారులకు ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు. అవసరమున్న చోట మ్యాన్ హెూల్స్ పునరుద్ధరించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ మహెూత్సవానికి హాజరైన మాజీ మంత్రి కొప్పుల

జగిత్యాల జిల్లా అక్టోబర్ 17 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయ నవగ్రహ, ద్వజ స్తంభ యంత్ర ప్రతిష్ఠ, కలశ స్థాపన, శ్రీ సీతారామచంద్ర స్వామి ఉత్సవమూర్తి, కలశ స్థాపన, ప్రతిష్ఠాపన మహెూత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



# సిపిఆర్ పై అవగాహన కార్యక్రమంలో ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకల్ల వీరేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ రోజు (17 అక్టోబర్) సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసుసిటేషన్) పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పెద్దపల్లి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం లో జరిగింది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా డా. ప్రశాంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం పాల్గొని సిపిఆర్ చేసే విధానంపై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ ఇచ్చారు. అనంతరం పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా డా. వాణిశ్రీ మాట్లాడుతూ, “గుండె పోటు వంటి హఠాత్ ఆరోగ్య సమస్యలు నివారించాలంటే జీవన శైలి లో మార్పులు తెచ్చుకోవాలి. నిత్యం వ్యాయామం చేయాలి, తక్కువ క్రొవ్వు ఉన్న ఆహారం తీసుకోవాలి, ఉప్పు వాడకాన్ని తగ్గించాలి, బరువు నియంత్రణలో పెట్టాలి” అని సూచించారు.ఆమె మాట్లాడుతూ,“ఒకరు ఆకస్మికంగా కుప్పకూలితే వెంటనే శ్వాస ఉన్నదో లేదో పరిశీలించాలి. వెంటనే 108 కు సమాచారం ఇచ్చి, సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కల్పించవచ్చు. ఈ పరిజ్ఞానం సాధారణ పౌరులకు కూడా ఉండటం ఎంతో అవసరం. ఇది ప్రాణాల్ని రక్షించగల సామర్థ్యాన్ని అందిస్తుంది” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా. ఆర్. రాజమౌళి, డా. కె.వి. సుదాకర్ రెడ్డి, డా. బి. కిరణ్ కుమార్, డా. నిస్సీ క్రిస్టినా, డా. మమత, జిల్లా అధికారులు మాధవి, రంగా రెడ్డి, నరేష్, రవీందర్ సహా జిల్లాలోని పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ బంద్ ను విజయవంతం చేయండి పుప్పాల మహిపాల్

జగిత్యాల జిల్లా అక్టోబర్ 17 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో:బీసీలకు 42% రిజర్వేషన్ల పై ఈ నెల 18న బీసీ జేఏసీ చేపట్టనున్న బీసీ రాష్ట్ర బంద్ కు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించి బంద్ కు సహకరించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల మహిపాల్ తెలిపారు.సబ్బండ వర్గాలు బంద్ లో పాల్గొని చరిత్ర సృష్టించాలన్నారు.స్వచ్ఛందంగా విద్య సంస్థలు,వ్యాపార సంస్థలు,ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు బంద్ కు సహకరించి విజయవంతం చేయాలన్నారు.రాష్ట్ర బంద్ తో గల్లి నుంచి ఢిల్లీ వరకు సెగ పుడుతుంది.బీసీ రిజర్వేషన్ల పెంపుతో అన్ని కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందన్నారు.





# సిసి రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగంనాగేందర్‌యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 17 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీవాసులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణంలో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని పాదచారులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, క్రాంతి కిరణ్, నాగరాజు, నర్సింగ్ రావు, మోహన్ రెడ్డి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ బంద్‌కు ప్రతి ఒక్క కుల సంఘాలు మద్దతు తప్పనిసరి. సిద్దిపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు అందే నానిబాబు

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:17:: చేర్యాల న్యూస్:: రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నేడు జరగబోయే బంద్‌కు సిద్దిపేట జిల్లాలోని అన్ని మండలాల బీసీ సంఘ సభ్యులు అందరు పాల్గొని బంద్ చేయాలని ఈ సందర్భంగా జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు “అందే నానిబాబు” మాట్లాడుతు, 42 శాతం బీసీ రిజర్వేషన్లు కొరకు బంద్‌లో పాల్గొంటున్నామని పేర్కొన్నారు. బీసీ సమాజం హక్కుల కోసం, సామాజిక న్యాయం సాధన కోసం చేస్తున్న ఈ బంద్ చారిత్రాత్మక పోరాటమని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకట్ట వేస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ప్రజల హక్కులను అడ్డుకోవడం, సామాజిక న్యాయాన్ని నిరాకరించడం వారి అలవాటు. అందుకే ఈ బంద్ కేవలం బీసీల కోసం మాత్రమే కాదు న్యాయం, సమానత్వం కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాల్సిన రోజు అని అన్నారు. బీసీ సంఘ నాయకులు ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని అందే నాని బాబు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క మండలంలోని బందును చేయాలని పిలుపునిచ్చారు.



# ఏడుపాయల వనదుర్గమ్మ దర్శనం పునరుద్ధరణ

ప్రజాగొంతుక (పాపన్నపేట, అక్టోబర్17)దేశంలోనే రెండో వనదుర్గామాత ఆలయం.. మంజీరా ఏడు పాయలుగా చీలి ప్రవహించే ప్రాంతం.. జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయానికి జలదిగ్బంధం వీడింది. 62 రోజులుగా అమ్మవారి ఆలయం జలదిగ్బంధంలోనే ఉన్న సంగతి విధితమే. భారీ వర్షాల నేపథ్యంలో సింగూరు ప్రాజెక్టు నుంచి దిగువకు నీటిని వదలడంతో వనదుర్గామాత ఆలయం సమీపంలో ఉన్న 30 శతకోటి ఘనపుటడుగుల వనదుర్గా ప్రాజెక్టు పూర్తిగా నిండి పొంగిపొర్లింది. ప్రాజెక్టు పైనుంచి గంగమ్మ పరవళ్ళు తొక్కుతూ ఉధృతంగా దిగువకు ప్రవహించిన సంగతి తెలిసిందే. దీంతో వనదుర్గామాత ఆలయం ముందున్న ఏడు పాయల్లో ఒకటైన నదీపాయ ఉధృతంగా ప్రవహించడంతో అమ్మవారి ఆలయానికి భక్తుల రాకపోకలు స్తంభించాయి. దీంతో ఆగస్టు 14న అమ్మవారి ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేసిన విషయం విధితమే. వనదుర్గమ్మ ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ప్రతిష్టించి భక్తులకు అమ్మ దర్శనం కల్పించారు. 62 రోజుల తర్వాత శుక్రవారం నీటి ప్రవాహం పూర్తిగా తగ్గడంతో ఆలయంలోని చెత్తా చెదారాన్ని శుభ్రం చేసి వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అలంకరణ, అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి దర్శనాన్ని పునః ప్రారంభించారు. భక్తులు, సందర్శకులు నదీ పాయల్లో తనివితీరా పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గామాత దర్శనానికి బారులు తీరారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# శాయంపేట ఐకెపి సెంటర్ నిర్వాహకురాలు అరెస్ట్

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్14) : హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామంలో ఇటీవల రబీ పంట సీజన్ లో ఐకెపి సెంటర్ నిర్వాహకులు అక్రమాలు చేసిన విషయంలో క్రైమ్ నెంబర్ 196/2025లోని నేరస్తులను అరెస్టు చేసినట్లు పరకాల ఏసీపి సతీష్ బాబు , శాయంపేట సీఐ రంజిత్ రావు తెలిపారు వివరాల్లోకి వెళితే శాయంపేట మండలంలోని కాట్రపల్లి గ్రామంలో రబి సీజన్ లో మే నెలలో ఐకెపి సెంటర్ లో ఇటీవల 1 కోటి 86 లక్షలు అక్రమాలు జరిగిన విషయములో 11/10/2025 కేసు నమోదు అవ్వగా అక్రమాల కేసులో భాగస్వామిగా ఉన్నటువంటి శాయంపేట ఐకెపి సెంటర్ నిర్వాహకురాలు బలభద్ర హైమావతి పరారీలో ఉండగా శుక్రవారం ఆమెను అరెస్ట్ చేసి ఆమె వద్ద ఉన్నటువంటి సెల్ ఫోన్ ను మరియు నకిలీ ఎంట్రీలు చేయడానికి ఉపయోగించిన ట్యాబ్ ను వరి ధాన్యం టోకెన్స్ బుక్ లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఏసీపి సతీష్ బాబు, సీఐ రంజిత్ రావు తెలిపారు.

# బీసీ బందు విజయవంతం చేయాలి



బీసీ సంఘ అధ్యక్షుడు రొట్టె శ్రీధర్ ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ బీసీల హక్కుల కోసం, బీసీలం మేము ఎంతో మాకంత రిజర్వేషన్ అని, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు రేపు జరుగుతున్న బందుకు పాఠశాలలు, వాణిజ్య సంస్థలు ప్రజలు సహకరించాలని ఇటిక్యాల గ్రామ బీసీ సంఘ అధ్యక్షుడు రొట్టె శ్రీధర్ పిలుపును ఇవ్వడం జరిగింది



# బీసీ రిజర్వేషన్ 42% మరియు తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన

ఎస్ డి ఎల్. విజయ్ దళపతి ప్రజా గొంతుక ప్రతినిధి / ఖమ్మం ఈనెల 18వ తారీఖున బిసి కుల సంఘాలు ప్రజాస్వామిక వాదులు రాజకీయ పార్టీలు బహుజన సంఘాలు సామాజిక శక్తుల సహకారంతో బీసీలకు 42% స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల సాధన కోసం పార్లమెంట్ సవర్ణ చేసి 9 షెడ్యూల్లో చేర్చాలని ఇప్పుడు జరగబోయే స్థానిక ఎలక్షన్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బంద్ కు ఎస్ డి ఎల్ విజయ్ దళపతి సంపూర్ణంగా మద్దతు తెలిపారు

# భర్తను ఉరి పెట్టి చంపిన భార్య ధర్మసాగర్ పోలీసులు నిందితురాలు యాదలక్ష్మిని అరెస్ట్ చేశారు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:ధర్మసాగర్ మండలంలోని పెద్దపెండ్యాల గ్రామంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. భార్య చేత భర్త ఉరి పెట్టి హత్యకు గురైన ఘటన స్థానికంగా కలకలం రేపింది.వివరాల ప్రకారం, పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన రాజారపు వెంకటయ్య (65) తన కుమారుడు రాజారపు అశోక్ (33) ను తన కోడలు రాజారపు తాటి యాదలక్ష్మి చంపిందని ధర్మసాగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దరఖాస్తు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో పోలీసులు నిందితురాలి కోసం గాలింపు చేపట్టి, 17 అక్టోబర్ న పెద్దపెండ్యాల సమీపంలోని కపిల్ వెంచర్ వద్ద యాదలక్ష్మిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితురాలు చేసిన ప్రకటన ప్రకారం నేను తాటి యాదలక్ష్మి, వయస్సు 28 సంవత్సరాలు, పెద్దపెండ్యాల గ్రామానికి చెందినవాడైన రాజారపు అశోక్‌తో 2013లో ప్రేమ వివాహం చేసుకున్నాను. మాకు ఇద్దరు కుమార్తెలు చైతన్య (12), చరణ్య (11) మరియు ఇద్దరు కుమారులు నాని (9), నిశాల్ (7) ఉన్నారు. మా వివాహం తర్వాత కొంతకాలం సుఖంగా గడిచింది. కానీ తరువాత నా భర్త మద్యానికి బానిసై తరచుగా అనుమానంతో గొడవలు పెట్టుకునేవాడు. ఎంత సముదాయించినా వినకుండా నన్ను వేధించేవాడు. 16 అక్టోబర్ సాయంత్రం 6.30 గంటల సమయంలో కోపంతో నా చున్నీతో భర్త మెడకు చుట్టి బిగించి ఉరి పెట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు అని అంగీకరించింది.హత్య అనంతరం యాదలక్ష్మి ఇంటి వద్ద నుంచే పారిపోయి రాత్రంతా రాంపూర్ దారిలోని కపిల్ వెంచర్ వద్ద దాగి ఉండగా,పోలీసులు గాలింపు నిర్వహించి ఆమెను అదుపులోకి తీసుకున్నారు.మృతుడి తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉండడం, అలాగే నిందితురాలికి బంధువులు ఎవరూ లేకపోవడం వలన, నిందితురాలి నలుగురు చిన్న పిల్లలను ధర్మసాగర్ పోలీసులు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సి డబ్ల్యూ సి), హనుమకొండకు అప్పగించారు.ధర్మసాగర్ ఎస్ఐ మరియు సిబ్బంది ఈ ఘటనపై పూర్తి విచారణ జరుపుతున్నారు. నిందితురాలు రాజారపు తాటి యాదలక్ష్మిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

# క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తుకు ఐటిడిఏ సహకారం



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పథకాలు సాధించి భద్రాచలం ఐటీడీఏ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం నాడు దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో డివిజన్ స్థాయి గిరిజన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నచ్చిన క్రీడలలో పాల్గొని మీ భవిష్యత్తును బంగారు బాటలో పయనించేలా చేసుకోవాలని, క్రీడాకారుల ఉజ్వల భవిష్యత్తు కోసం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఏ సహాయం కావాలన్నా తప్పనిసరిగా అందిస్తామని అన్నారు. క్రీడలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు మీలోని ప్రతిభను, నైపుణ్యాలను వెలికి తీసుకొని, ప్రతిరోజు చదువుతోపాటు మీరు కోరుకున్న క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి తప్పనిసరిగా సాధన చేస్తూ ఉండాలని, మీరు అనుకున్న లక్ష్యం సాధించే వరకు విశ్రమించకూడదని అన్నారు. క్రీడలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు ఓటమి చెందినంత మాత్రాన నిరుత్సాహపడకూడదని తప్పనిసరిగా గెలవడానికి ప్రయత్నించాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి టెన్నికాయిట్ మరియు వాలీబాల్ క్రీడలు ఆడి విద్యార్థులకు ఉత్సాహపరిచారు. ఈ డివిజన్ స్థాయి క్రీడలలో 250 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటున్నందున వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, సంబంధిత పీఈటీలు వారికి ఇష్టమైన క్రీడలలో తర్ఫీదు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, పాఠశాల హెచ్ఎంలు సోమశేఖర్, నరసింహారావు, శ్రీనివాసరావు, క్రీడల సెక్రటరీ వసంత్, పీడీలు హరికృష్ణ, వెంకటేశ్వర్లు, జయ, పీఈటీలు వెంకటేశ్వర్లు, బాబురావు, పార్వతి, ఉపాధ్యాయులు హనుమంతు, లక్ష్మణరావు, సర్వేశ్వరరావు, రాజు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయి గారి పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని



ఎమ్మార్పీఎస్ డిమాండ్ ప్రజా గొంతుక ప్రతినిధి ఖమ్మం నేలకొండపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు. మాదాసు వెంకన్న మాదిగ అధ్యక్షతన ఎమ్మార్వో కార్యాలయ ముందు జరిగిన మహా ధర్నా ఎమ్మార్వోకార్యక్రమనికి ఎమ్మార్పీఎస్. మహాజన సోషలిస్టు పార్టీ. వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు అనుబంధ సంఘాల.ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కందగట్ల. విజయ్ మాదిగ గారు మరియు పీహెచ్పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సామినేని.భవాని చౌదరి గారు యొక్క ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ బి ఆర్ గవాయి గారిపై జరిగిన దాడి భారత రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తూ ఈ దాడిని ఖండిస్తూ 79 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఎంతోమంది సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగా ఉన్నారు వారి ఎవరి మీద జరగని దాడి గవాయి గారి మీద జరగటం ముమ్మాటికి గవాయి గారు దళితులు కావటం వలనే ఈ దాడి జరిగిందని సిజెఐ గవాయి గారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా రిజర్వేషన్ ప్రకారం పదవి చేపట్టలేదని ఉన్నతమైన విద్యాభ్యాసం చేయటం వలన జ్ఞానం వల్లనే ఉన్నతమైన విద్యావంతులు కావడం వలనే భారత రాజ్యాంగం పట్ల అపారమైన మేధస్సు కలిగి ఉండటం వలననే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారని భారతదేశ ప్రథమ పౌరునిగా ప్రమాణ స్వీకారం చేయాలన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారిసమక్షంలోనే ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుంది అలాంటి వ్యక్తిపై బూటుతో దాడి చేయడం అంటే భారత రాజ్యాంగం పైన దాడి చేసినట్లు సనాతన ధర్మం పేరుతో ఇలాంటి పాశవికమైన అనాగరిక చర్యకు పాల్పడిన వ్యక్తిపై సీనియర్ జడ్జిలతో విచారణ జరిపించలని ప్రభుత్వం సుమోటో కేసుగా తీసుకొని అతనిపై కఠినమైన చర్య తీసుకుని శిక్షించాలని వారికి విధించే శిక్ష భవిష్యత్తులో ఇలాంటి సంఘటనల వెనక ఉన్న వారిని ఈ దాడికి కారకులైన వారిని కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావతం కాకుడ సుప్రీంకోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్ మాదిగ విహెచ్పిఎస్ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కట్టెకోల వెంకటేశ్వర గౌడ్ గారు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ గారు పొట్ట పెంజర. బాలస్వామి మాదిగగారుతోళ్ల వెంకన్న మాదిగగారు ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు రాయబారపు గురవయ్య మాదిగ గారు పులిపాటి ప్రకాష్ సమాచారకు చట్టం జిల్లా ఇంచార్జ్ కట్టెకోల నరసయ్య గౌడ్ గారు సీనియర్ జర్నలిస్ట్ మారేపల్లి రాందాస్ మాదిగ తోళ్ల వీరస్వామి మాదిగ కుక్కల సుధాకర్ శ్రీకాంత్. సిసింద్రీ.చారి.తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కె. రేగుబల్లి విద్యార్థి



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని కె. రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఉబ్బలక్ష్మి రాష్ట్రస్థాయి వాలీబాల్ టీం కి సెలెక్ట్ అయ్యింది. 69వ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ వాలీబాల్ పోటీలలో కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికు ఎంపికైంది. ఈనెల 18 నుండి నిజామాబాద్ లో జరగబోయే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి వాలీబాల్ టీంలో తను ఆడనున్నట్లు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి ఉబ్బలక్ష్మికి పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# అయ్యప్ప మహా పాదయాత్ర ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లు

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 17 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో జరిగిన శబరిమల మహా పాదయాత్ర ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లు పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములు భక్తులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ స్వాములకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం18 అక్టోబర్2025

# బీసీ ఉద్యమకారుల బంద్ కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మద్దతు

ప్రజా గొంతుక అక్టోబర్ 17 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ బిల్లును గవర్నర్,రాష్ట్రపతి ఆమోదించని వైఖరిని నిరాశిస్తూ.జీవో నెంబర్ 9 ఆర్డినెన్స్ పై రాష్ట్ర హైకోర్టు స్టే విధించడానికి వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో బీసీ సంఘాల ఐక్యంగా అక్టోబర్ 18న రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చాయి.అలానే రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆందోళనలకు పిలుపునిచ్చాయి.ఈ కార్యక్రమాలను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా తెలంగాణ రాష్ట్ర కమిటీ బలపరుస్తూ మద్దతు ఇవ్వడం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగానే ములకలపల్లి మండల కేంద్రంలో జరిగే బిసి ఉద్యమకారుల బందు కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా నాయకులు పాల్గొనాలని సంయుక్త మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ పిలుపునివ్వడం జరిగింది.భారతదేశ ఆర్థిక రాజకీయ సాంఘిక అసమాన తల కారణంగా 1952లో రాజ్యాంగ నిర్మాణ కర్తలు రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచారు.ఏ మేరకు ఆయా వర్గాలకు సాంఘిక ఉపశమనం కొంత కలిగింది.ఉద్యోగులలో,విద్యలో,రాజకీయ పదవులలో కొంత భాగం లభించింది.దానితో సామాజిక పొందికలు కొంత భాగం అయ్యారు.ఇది సామాజిక న్యాయం కోణంలో కొంత ఉపయోగం జరిగింది.అయితే దీనితోనే సంపూర్ణ సామాజిక న్యాయం జరగదు.అయితే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాలు అందులోని మరింత వెనక నున్న వారికి సామాజిక న్యాయం జరగాలి.దానికి ఆయా జనాభా ప్రాతిపదికన వర్గీకరణ జరిగి,అన్ని ఉపాధి,ఉద్యోగాలు,విద్య,రాజకీయ పదవులు రంగాలలో తగిన భాగస్వామ్యం అందుకోగలగాలి.42% రాజకీయ రిజర్వేషన్ కోసం బీసీ వర్గాలు ఐక్యంగా చేస్తున్న కార్యక్రమాలను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా క్రియాశీలకంగా బలపరుస్తుంది.




## దొంతి శ్రావణ్ముదిరాజ్ ఆధ్వర్యంలో

ఘనంగా మోహన్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 17 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు బండారి మోహన్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు మియాపూర్ లో దొంతి శ్రావణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిధిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ తో కలసి హాజరై బండారి మోహన్ ముదిరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, రాచమల్ల నాగులు గౌడ్, భగత్, సాయికిషోర్, సాయినాగేష్, వీరేందర్, కిరణ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన....




ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట (అక్టోబర్17) /హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై బూటు విసిరిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన వారిని కేసు నమోదు చేయకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు తక్షణమే నిందితున్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు సుప్రీంకోర్టు న్యాయ వ్యవస్థ పై దాడి చేయడం అంటే యావత్ భారత రాజ్యాంగం మీద దాడి చేయడమేనని ఇలాంటివి అత్యంత ప్రమాదకరమైనదని మండిపడ్డారు ఈ దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసేంతవరకు దళితులకు రక్షణ కల్పించేంతవరకు పోరాటం ఆగదని మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 27 లక్షల మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన నిర్వహించి తీరుతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అరకిల్ల దేవయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్ మాదిగ, మండల నాయకులు మామిడి భాస్కర్ మాదిగ, సాంబరాజు మాదిగ, మారపల్లి చిరంజీవి మాదిగ, మామిడి కుమార్ మాదిగ, మామిడి తిరుపతి మాదిగ, మామిడి శ్రీనివాస్ మాదిగ, మామిడి కుమారస్వామి మాదిగ, జలుబురి రమేష్ మాదిగ, విహెచ్పిఎస్ గ్రామ అధ్యక్షుడు సామల భాస్కర్ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి.



జగిత్యాల జిల్లా అక్టోబర్ 17 ప్రజా గొంతుక న్యూస్ భారత అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి పై బూటు విసిరి దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది....ఈ సందర్భంగా మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్. గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు.గవాయ్ స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించు కోలేకపోతున్నాయని, ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు.ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటు న్నటువంటి పోలీస్ వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈ దేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు.ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి తో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సి.జే. పై దాడి చేయడం అంటే యావత్తు న్యాయ వ్యవస్థ మీద, భారత రాజ్యాంగం మీద ప్రజాస్వామ్య స్ఫూర్తి మీద దాడి చేయడమేనని, ఇలాంటివి ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకర మైనదని మండిపడ్డారు.రాజ్యాంగ విలువల పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత, ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన జ్ఞాన సంపన్నుడిగా పేరుగాంచిన, రాజ్యాంగమే ప్రామాణికంగా భావించే న్యాయ కోవిదుడిపై దాడికి దిగడం అనాగరికమైన చర్య అని, ఈ దాడికి పాల్పడ్డ నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 27,న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికలాంగులు గట్ల సాయి ప్రసాద్, మంగ సాయి నిఖిల్, లక్ష్మి అనురాధ గంగు మల్లయ్య రాకేష్ తదితరులు పాల్గొన్నారు....



# బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ బీసీలకు కేటాయించిన 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకునే కుట్రలు బహిరంగమవుతున్నాయని, ఈ పరిస్థితుల్లో బీసీ వర్గం ఐక్యంగా ముందుకు రావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బిసి నాయకులు జంగిటి విద్యనాథ్ పిలుపునిచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బీసీ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. రిజర్వేషన్ హక్కులను దెబ్బతీయాలనే ప్రయత్నాలు ఎవరూ సహించరని హెచ్చరించారు.బీసీ హక్కుల సాధన కోసం నిరంతర పోరాటమే లక్ష్యమని తెలియజేశారు. ఈ సందర్భంగా అల్వాల ఎల్లయ్య, ఎండి మసూద్, బాలకిషన్, గుర్రపు బాలరాజు, చెరుకూరి శ్రీనివాస్ , దిడిగా రమేష్ ,సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకురాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నేడు జరగబోతున్న బందుకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత వెంకన్న మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని పేర్కొన్నారు. బీసీ సమాజం హక్కుల కోసం, సామాజిక న్యాయం సాధన కోసం చేస్తున్న ఈ బంద్ చారిత్రాత్మక పోరాటమని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకట్ట వేస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ప్రజల హక్కులను అడ్డుకోవడం, సామాజిక న్యాయాన్ని నిరాకరించడం వారి అలవాటు. అందుకే ఈ బంద్ కేవలం బీసీల కోసం మాత్రమే కాదు న్యాయం, సమానత్వం కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాల్సిన రోజు అని అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బీసీ జేఏసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నేడు జరగబోతున్న బంద్‌కు పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ కమిటీ సంపూర్ణ మద్దతు అందిస్తుందని పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కిరెడ్డి శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ.. 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించడం మన అందరి హక్కు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని పేర్కొన్నారు. బీసీ సమాజం హక్కుల కోసం, సామాజిక న్యాయం సాధన కోసం చేస్తున్న ఈ బంద్ చారిత్రాత్మక పోరాటమని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకట్ట వేస్తున్న పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ప్రజల హక్కులను అడ్డుకోవడం, సామాజిక న్యాయాన్ని నిరాకరించడం వారి అలవాటు. అందుకే ఈ బంద్ కేవలం బీసీల కోసం మాత్రమే కాదు న్యాయం, సమానత్వం కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాల్సిన రోజు అని అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయగలరు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ బిసి బందును విజయవంతం చేయాలని ఓబిసి జిల్లా వైస్ చైర్మన్ చెరుకురి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కొరకు జన గణన నిర్వహించి బీసీల అభ్యున్నతికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయం బీసీలు చైతన్యవంతం కావాలని అన్ని రంగాల్లో రాణించాలని రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కామారెడ్డి సభ తీర్మానం డిక్లరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు క్యాబినెట్లో ఆమోదం పొందింది కానీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బీసీల పట్ల చిత్తశుద్ధి లేక వారి అభ్యున్నతికి అడ్డుపడుతుంది కావున బీసీ సోదర సోదరీమణులారా అనగా 18 10 2025 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బిల్లు 42% రిజర్వేషన్ కేంద్రంలో ఆమోదం పొందాలని బందుకు పిలుపునివ్వడం జరిగింది కావున నా ప్రాణ సమానులైన తెలంగాణలోని సోదర సోదరీమణులు అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరు అని కోరారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ







# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న..**



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం రైతును రాజును చేయాలనే లక్ష్యంతో రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డిఅన్నారు. శుక్రవారం రోజున బచ్చన్నపేట మండలంలోని ఆలింపూర్, కట్కూర్,బండ నాగారం, కేసిరెడ్డిపల్లి గ్రామాలలో ఐకేపీ, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు,మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాలలోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని అన్నారు. మొదటి గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2389, రెండవ గ్రేడ్ ధాన్యానికి రూ. 2369 మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే సన్నవడ్లకు బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల్లో జమ కానున్నాయని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యమని,వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరపాలని రైతులను ఎవరైనా ఇబ్బందులు పెడితే వెంటనే సమాచారం ఇవ్వాలని ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ బాలస్వామి, ఏపీఎం రవి, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జ్ బండ కింది హరిబాబు, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మాజీ ఎంపిటిసిఎండి మసూద్,జంగిటి విద్యనాథ్, జిల్లా సందీప్, నిడిగొండ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు మట్టి బాలరాజు , ఇజ్జగిరి రాములు, ఇప్ప శ్రీధర్ రెడ్డి ,చెరుకూరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం...



ప్రజా గొంతుక్ బచ్చన్నపేట మండలం ఇటీవల పలు రకాల అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు బచ్చన్నపేట టౌన్ ప్రధాన కార్యదర్శి అయిన కర్రె నరేష్ (చిట్టి) యొక్క దీన స్థితి గతిని ప్రచురించిన పత్రికలు,పలు రకాల సామాజిక మాధ్యమాలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి బచ్చన్నపేటకు విచ్చేసి కర్రె నరేష్ యొక్క స్వగృహానికి వెల్లి నరేష్ ను పరామర్శించి, నరేష్ కు పలు రకాల హామీలు ఇచ్చారు.అందులో భాగంగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి తన స్వంత నిధులతో నరేష్ కు మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లును పూర్తిగా నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చి,అనంతరం వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రశాంత్ రెడ్డి తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండకింది హరిబాబు,బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ , సీనియర్ నాయకులు జిల్లా సందీప్ ,దళిత రత్న అవార్డు గ్రహీత దర్రపు నరేష్ , బచ్చన్నపేట మాజీ ఉపసర్పంచ్ హరికృష్ణ, అలింపూర్ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ , మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు, కేసిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మల్లవరం దివ్య అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు